# ప్రజాజ్యోతి

## వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

గురువారం 7-08-2025 పేజీలు : 9




## రామప్ప దేవాదుల నీటిని గణప సముద్రానికి తరలించాలి

**ఆయకట్టు రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలి**
**మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి**
**గణప సముద్రం సరస్సు నీటిమట్టాన్ని పరిశీలించిన బిఆర్ఎస్ నాయకులు**

గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 06

రామప్ప నుండి దేవాదుల నీటిని గణప సముద్రం సరస్సుకు తరలించాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆయన కాకతీయులు నిర్మించిన గణప సముద్రం సరస్సు నీటి మట్టాన్ని బి ఆర్ఎస్ నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ వ్యవసాయ సీజన్ లో సరైన వర్షాలు పడకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడిందని ప్రస్తుతం సరస్సులో కేవలం 15 అడుగుల నీరు మాత్రమే నిల్వ ఉందని ప్రతిరోజు మిషన్ భగీరథ పథకం ద్వారా నాలుగు మండలాలకు నీటిని తరలిస్తుండడంతో ఆయకట్టు రైతులు ఆందోళనలో ఉన్నారన్నారు. ఈ వర్షాకాలం సీజన్ లో ఇప్పటివరకు భారీ వర్షాలు పడకపోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని అడపాదడప పడ్డ వర్షాలకు రైతులు నాట్లు వేసుకొని సాగునీటి కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.

మిగతా 9లో...




వరంగల్ : ఇటీవల కురిసిన వర్షాలతో వచ్చిన కొద్దిపాటి నీరు మినహా చెరువులు, కుంటలు, ప్రాజెక్టులు నిండక ఖరీఫ్ సాగుపై రైతులు క్రమేపీ ఆశలు కోల్పోతూ ఆందోళన చెందుతున్న దశలో నీటి పారుదల శాఖ శుభవార్త వినిపించింది. వరిపొలాలు, పత్తి, మొక్కజొన్న పంటలు నీరులేక ఎండల తీవ్రతకు ఎండిపోతుండటంతో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నీటిని వదలాలని తీసుకున్న నిర్ణయం వాటికి ప్రాణం పోయనున్నది. రాష్ట్రస్థాయి సమీకృత నీటి ప్రణాళిక యాజమాన్య కమిటీ సమావేశం ఈ నెల 7 నుంచి శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కింద ఉన్న కాకతీయ, లక్ష్మీ కాలువలకు సాగునీరు వదలాలని నిర్ణయించింది. ఈ మేరకు గురువారం ఉదయం 11 గంటలకు నీటి విడుదల ప్రారంభం కానున్నది. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పూర్తి నీటినిల్వ సామర్థ్యం 80 టీఎంసీలు కాగా 50 టీఎంసీల నీరు ప్రాజెక్టులోకి వచ్చి చేరినప్పుడే సాగు అవసరాల కోసం నీరు విడుదల చేయడం ఆనవాయితీగా వస్తున్నది. గత సంవత్సరం ప్రత్యేక సందర్భంలో 45 టీఎంసీల నీరు ఉన్న దశలోనే పంటలను కాపాడడానికి నీటి విడుదల చేశారు. ప్రస్తుతం ప్రాజెక్టులో 40.582 టీఎంసీల నీరు మాత్రమే ఉన్నది. అయినా ఆయకట్టు పరిధిలో ఇంకా నాట్లు పూర్తికాకపోవడం రైతులు పోసుకున్న నార్లు ముదిరి ఎండిపోతున్నాయి. నాట్లు వేసిన పొలాలు కూడా అవసరమైన నీరందక ఎండిపోతుండగా పత్తి, మొక్కజొన్న పంటల పరిస్థితి కూడా ఆశలు వదులు కోవాల్సిన దశకు చేరుకున్నది. దీంతో 40 టీఎంసీలు ఉన్నా నీటి విడుదల చేయాలని నిర్ణయించారు. ఈ నిర్ణయాన్ని శ్రీరాంసాగర్ ఆయకట్టు పరిధిలో ఉన్న రైతులు స్వాగతిస్తూ హర్షిస్తున్నారు.



## ఇందిరమహిళా శక్తి ఎందరో
## మహిళలకు స్వయం ప్రతిపత్తి

**ఆర్థిక భరోసా కల్పిస్తున్న వనిత టీ స్టాల్ : జిల్లా కలెక్టర్ రిజ్వాన్ షేక్**

**జనగామ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 6 (ప్రజాజ్యోతి) :** కోటి మంది మహిళామణులను కోటీశ్వరులగా తీర్చిదిద్దాలనే మహోన్నత లక్ష్యంతో ఇందిరా మహిళాశక్తి పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.కలెక్టరేట్ ముందు కళ్యాణి స్వయం సహాయక సంఘానికి చెందిన మంజుల అనే మహిళ 2 లక్షల ఋణం తో ఏర్పాటు ..

మిగతా 9లో...

## ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహనీయుడు

# ప్రొఫెసర్ జయశంకర్ :జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 6 (ప్రజా జ్యోతి)** ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ అని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. బుధవారం ఆచార్య జయశంకర్ జయంతిని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని ఆయన విగ్రహానికి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఐడీఓసి కార్యాలయంలో జరిగిన జయంతి వేడుకల్లో ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలు, ఆలోచనలు నేటి తరం స్ఫూర్తిగా తీసుకోవాలని పేర్కొన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం అహర్నిశలు కృషి చేశారని ఆయన త్యాగనిరతిని కొనియాడారు. ఆచార్య జయశంకర్ సేవలు నేటి తరానికి తెలియాలని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జయంతి నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు. 1969 తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారని, తెలంగాణ ఉద్యమానికి వెన్నెముకగా నిలిచారని పేర్కొన్నారు. స్వరాష్ట్ర సాధనకు తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుని ఆశయాలు సాధనకు మనమంతా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కలెక్టరేట్ ఏఓ మురళీధర్, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మండల బంద్ విజయవంతం

- ప్రజల సమస్యలు ఎమ్మెల్యేకు పట్టవా
- రోడ్డు నిర్మాణానికి 100 కోట్లు కేటాయించే వరకు పోరాటం ఆగదు
- సిపిఎం జిల్లా కార్యదర్శి బీరెడ్డి సాంబశివ

**వెంకటాపురం ఆగస్టు 06 (ప్రజాజ్యోతి) :** సిపిఎం పార్టీ వెంకటాపురం మండల కమిటీ ఆధ్వర్యంలో తలపెట్టిన బంద్ బుధవారం మండల వ్యాప్తంగా ఎలాంటి అవాంతరాలు లేకుండా విజయవంతంగా ముగిసింది. అనంతరం జరిగిన సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి బి రెడ్డి సాంబశివ మాట్లాడుతూ..గత పది రోజులుగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రోడ్ల సమస్యపై నిరంతర పోరాటం కొనసాగుతుందని,అందులో భాగంగానే బుధవారం మండల బంద్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ బందుకు మండలంలోని వ్యాపారస్తులు,ఉద్యోగులు, విద్యార్థులు,మేధావులు, ప్రజలందరు సంపూర్ణ బంద్ నిర్వహించి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు సహకరించారని అన్నారు. గత పది రోజులుగా జరుగుతున్న పోరాటం పట్ల ప్రభుత్వం సానుకూలంగా వ్యవహరించడం లేదని,ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసులు,దళితులు, బీసీలు,ఇతర కులాల పేద ప్రజలు అత్యవసర పరిస్థితిలో అంబులెన్స్ వెళ్లడానికి కూడా దారి లేక రోగులు నానా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రజలు కష్టాలు,బాధల్లో ఉంటే ఈ నియోజకవర్గ ఎమ్మెల్యేకు చీమకుట్టినట్లు అయినా లేదని,అసలు ఈ నియోజకవర్గానికి ఎమ్మెల్యే ఉన్నారా అనే డౌటు వస్తుందని అన్నారు. భద్రాచలం నుంచి గత నెల రోజులుగా బస్సులు రాక ప్రజలు మండల కేంద్రానికి రావాలంటే ఆటోలలో ప్రయాణం చేయలేక నానా అవస్థలు పడుతున్నారని,గత పది రోజులుగా చేస్తున్న పోరాటంతో కంటి తుడుపు చర్యలుగా బస్సులు పంపారని బస్ సర్వీస్ కొనసాగుతుందన్న నమ్మకం మాకు లేదని అన్నారు. హనుమకొండ నుంచి వచ్చే ఆర్టీసీ సర్వీస్ లను యాకన్న గూడెం వరకు నడిపించాలని డిమాండ్ చేశారు. రోడ్డు నిర్మాణానికి 100 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసేంతవరకు ప్రత్యక్ష ఆందోళన కొనసాగుతుందని,అవసరమైతే అఖిల పక్షానికి పిలుపునిస్తామని,సిపిఎం రాష్ట్ర నాయకత్వం సహకారంతో ముఖ్యమంత్రి,మంత్రుల దృష్టికి సమస్యను తీసుకెళ్తామని,సమస్య పరిష్కారం అయ్యేంతవరకు వదిలిపెట్టే ప్రసక్తే లేదని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతంలో ఇక్కడున్న వనరులను ప్రభుత్వాలు కాజేసేందుకు ప్రయత్నం చేస్తున్నాయని,వాటి నుంచే వచ్చే ఆదాయం మీద ఉన్న శ్రద్ధ ఇక్కడున్న ప్రజలు మీద లేదని,వాళ్ళ బాగోగులు పట్టించుకునే పరిస్థితిలో ప్రభుత్వం లేదని అన్నారు. ఇసుక ద్వారా వచ్చే ఆదాయాన్ని వాళ్ళ ఖజానాలో వేసుకొని పబ్బం గడుపుతూ ప్రభుత్వాన్ని నడుపుకుంటున్నారు కానీ దాని నుంచి వచ్చిన వాటాను ఇక్కడ ప్రాంత ప్రజలకు ఖర్చు పెట్టేందుకు టిఆర్ఎస్,కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏమాత్రం సుముఖంగా లేవని తెలిపారు. ఇసుక లారీల వలన ఈ ప్రాంతం



మరొక 30 సంవత్సరాలు వెనక్కి వెళ్లిందని,అభివృద్ధి అవుతూ జాతీయ రహదారులు విస్తరిస్తున్న ఈ దశలో నియోజకవర్గం నుంచి మండల కేంద్రాలకు రహదారులు ధ్వంసం అయ్యి వెనక్కి వెళ్లిన పరిస్థితి ఉందని అన్నారు. 40 కిలోమీటర్లు ప్రయాణం చేయాలంటే నాలుగు నుంచి ఐదు గంటల సమయం పట్టే పరిస్థితి ఉందని,ఇట్లాంటి ప్రయాణంతో ప్రజలు నరకయాతన పడుతున్నా ప్రభుత్వం మాత్రం స్పందించట్లేదని,వారికి డబ్బుల మీద ఉన్న ఆశ ప్రజల మీద లేదని అర్థమవుతుందని అన్నారు. జిల్లా మంత్రి సీతక్క,నియోజకవర్గ ఇన్చార్జి మంత్రులు పొంగులేటి,తుమ్మల ఎందుకు స్పందించడం లేదని మండిపడ్డారు. వాజేడు,వెంకటాపురం మండలాల ప్రజలు భద్రాచలం నియోజకవర్గంలోని తెలంగాణ రాష్ట్ర ప్రజలు కారా ఎందుకని ఈ ప్రాంతంపై కపట ప్రేమ చూపిస్తున్నారని ప్రశ్నించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొప్పుల రఘుపతిరావు మాట్లాడుతూ..ప్రభుత్వం ఈ సమస్యను తొందరగా పరిష్కరించకపోతే జిల్లా వ్యాప్త ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని,ఎట్టి పరిస్థితుల్లో ఈ సమస్యను పరిష్కారం చేయకుండా వదిలిపెట్టే ప్రసక్తే లేదని అన్నారు. ఇసుక లారీలకు ప్రత్యేక పార్కింగ్ స్థలాలు కేటాయించాలని రోడ్లమీద నిలిపేందుకు ప్రయత్నం చేస్తే ప్రత్యక్ష ఆందోళనకు పూనుకుంటామని,రోడ్లమీద నిలుపుదల చేస్తే ప్రజల రవాణాకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. ప్రజలు పూర్వకాలంలో జీవించిన పరిస్థితులతో నరకయాతన పడుతున్నారని,విద్యార్థులు స్కూళ్లకు రావాలన్న ఉద్యోగులు ఆఫీసులకు రావాలన్నా ఇబ్బందులు పడుతున్నారని,ఇకనైనా ప్రభుత్వం స్పందించాలని లేనియెడల సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గ్యానం వాసు, నాయకులు కుమ్మరి శ్రీను,కట్ల నరసింహాచారి,వంకా రాములు,చిట్టెం ఆదినారాయణ,తోట నాగేశ్వరరావు,బొగట విజయ్,బొగటా సాంబశివరావు,గుండమ్మల ప్రసాద్,జజ్జరి దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జయశంకర్ జయంతి వేడుకలు



**శాయంపేట ఆగస్టు 6 ప్రజా జ్యోతి:** మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ చిత్రపటానికి మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ స్వరాష్ట్ర సాధన స్వాప్నికుడు జయ శంకర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో చిందం రవి, మారపల్లి వరదరాజు, మారపల్లి రాజేందర్, బాసని మార్కండేయ, శాంత, కట్టయ్య, శంకర్, రమేష్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## పలిమెల మండలంలో జిల్లా కలెక్టర్ విస్తృత పర్యటన

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 6 (ప్రజాజ్యోతి)**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మారుమూల అటవీ ప్రాంతమైన పలిమెల మండలంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ బుధవారం రోజున విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మొదటగా పంకెన గ్రామంలోని కెజీబివి పాఠశాలను సందర్శించి 6వ తరగతి విద్యార్థులతో పాఠాలు చదివించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పాఠశాలలోని స్టోర్ రూమ్, వంట గది, సైన్స్ ల్యాబ్ ను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి, భోజనంలో నాణ్యత తప్పనిసరిగా పాటించాలని సూచించారు. నాణ్యత లోపించకుండా చూసుకోవాలని, ఏదైనా జాప్యం లేదా నిర్లక్ష్యమైతే కఠిన చర్యలతో పాటు అవసరమైతే సస్పెన్షన్ చేసేందుకు కూడా వెనుకాడబోమని స్పష్టం చేశారు. అనంతరం పలిమెల మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సమీకృత కార్యాలయాల భవన నిర్మాణ పనులు, ఏంఆర్ సి భవనాలను పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రోడ్డు, ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు విడుదల చేస్తామని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ క్యాంపెక్స్ నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ఆదేశించారు. అనంతరం నర్సరీని పరిశీలించిన కలెక్టర్, నర్సరీలో వెదురు మొక్కల పెంపకం తీరును పరిశీలించారు. అక్కడి నుంచి మొదెదు రేంజ్ పరిధిలోని అటవీ శాఖ వాచ్‌టవర్, అడవుల సంరక్షణ, పెంపకానికి తీసుకుంటున్న చర్యలను పరిశీలించారు. అటవీ శాఖ వాచ్ టవర్ ప్రాంతంలో మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణకు ఖాళీగా ఉన్న అటవీ భూముల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, తహసీల్దార్ అనిల్, ఎంపిడిఓ ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ జీవితం దేశానికే ఆదర్శం

**తొర్రూరు, ఆగస్ట్ 6 ( ప్రజా జ్యోతి)**



తెలంగాణ జాతిపిత ఆచార్య జయశంకర్ జీవితం దేశానికే ఆదర్శమని ఆయన స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని ఏఎంసీ చైర్మన్ హనుమాన్ల తిరుపతిరెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్ అన్నారు. బుధవారం జయశంకర్ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ అధ్యక్షులు దేవరకొండ క్రిష్ణ ప్రసాద్ ప్రధాన కార్యదర్శి సిరికొండ విక్రం ఆధ్వర్యంలో 91 జయంతి సందర్భంగా అన్నారం రోడ్ లో గల ఆచార్య జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు రామ సహాయం కృష్ణ కిషోర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సుంచు సంతోష్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మెరుగు మల్లేశం గౌడ్, హనుమాన్ల నరేందర్ రెడ్డి, దేవరకొండ శ్రీనివాస్, చిట్టి మల్ల మహేష్, తలారి అశోక్, సంపత్, యాకయ్య, రామలింగం, పెద్ది ప్రవీణ్, రాంబాబు, ముత్యం అన్వేష్, కొండం ఉపేందర్ రెడ్డి, సట్ల చంటి, అన్వేష్, సాబీర్, వంశీ, వెంకట్, యాకూబ్ రెడ్డి, సాయి, పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలవడం ఖాయం

## శ్రీరామోజు శ్రీనివాస్ బీజేపీ మండల అధ్యక్షులు



**భీమదేవరపల్లి, ఆగస్టు 6 (ప్రజా జ్యోతి):**
తెలంగాణరాష్ట్రంలో రాబోయే ప్రభుత్వం బిజెపి దే నని కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు ప్రజల నమ్మకాన్ని వమ్ము చేశారనీ బిజెపి మండల అధ్యక్షులు శ్రీ రామోజీ శ్రీనివాస్ అన్నారు. రిజర్వేషన్ల పేరుతో బీసీల ఓట్లకోసం కొత్త నాటకం తెరమీదకు తీసుకొచ్చారు బీసీ బిడ్డలకు అన్యాయం చేస్తే ఊరుకునేది లేదు. బీసీ లా వాటా 52 శాతం కేటాయించాల్సిందే. ముస్లింల 10 శాతం తీసేయ్యాల్సిందే. మహా సంపర్క్ అభియాన్ లో భాగంగా రాష్ట్ర పార్టీ , కేంద్ర హెూంశాఖ సహాయక మంత్రివర్యులు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ ఆదేశాల మేరకు కొత్తకొండ ఎంపీటీసీ పరిధిలో స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కొత్తకొండ వీరభద్ర స్వామి భద్రకాళి అమ్మవారు దగ్గర కలపత్రాలను పెట్టి ప్రత్యక పూజలు నిర్వహించారు. తదనంతరం ఆలయ ప్రాంగణంలో స్వామివారి ఆశీస్సులతో కలపత్రాలను ఆవిష్కరణ చేశారు. ఇంటింటికి బిజెపి కలపత్రం ఇవ్వడం జరిగింది. మహిళలు రైతులు కార్మికులుఅన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తుంది. బిజెపి ప్రభుత్వమే. తెలంగాణ రాష్టం లో అన్ని గ్రామపంచాయతీలల్లో బీజేపీ వార్డ్ మెంబర్ లేకున్నా సర్పంచ్ లేకున్నా ఎంపీటీసీ. జడ్పీటీసీ ఎవరు లేకున్నా గ్రామాల అభివృద్ధి కోసం గ్రామపంచాయతీ అకౌంట్ లోకి నేరుగా అభివృద్ధి కోసం పంపిస్తున్న ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం. గ్రామాల్లో వీధి దీపాలు. డంపింగ్ యార్డ్. స్మశాన వాటికలు. సీసీ రోడ్డు లు రైతు వేదిక లు స్కూల్ అభివృద్ధి. గ్రామల అభివృద్ధి కేంద్ర ప్రభుత్వం చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వాలు మేము చేస్తున్నాం అని పబ్బం గడుపుతు ప్రజలను మోసం చేస్తున్నాయి. ముఖ్యంగా భీమదేవరపల్లి మండల ప్రజలు అర్ధంచేసుకొని రాబోయే ఎన్నికల్లో బీజేపీ కి మద్దతు ఇవ్వాలని ప్రజలను కోరడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య, మెట్టు అశోక్ రావు,మండల నాయకులు ముంజల నారాయణ,దొంగల వేణు, కంకల సదానందం, సిద్ధమల్ల రమేష్, పయ్యావుల రాజు మరియు బూత్ అధ్యక్షులు జనగామ కుమారస్వామి, గుములాపురం మహేష్, రెడ్డి సమ్మయ్య, జుర్రు అఖిల్, కోల శ్రీనివాస్, ముప్పు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఛలో ఢిల్లీ కార్యక్రమంలో పాల్గొన్న హసన్‌పర్తి మండల కాంగ్రెస్ నాయకులు



**హసన్ పర్తి, ఆగస్టు-06(ప్రజాజ్యోతి):**
బీసీ వర్గాల అభ్యున్నతికి కేంద్ర ప్రభుత్వం తక్షణమే న్యాయం చేయాలని హనుమకొండ జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి డిమాండ్ చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలనే డిమాండ్‌తో ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద బుధవారం నిర్వహించిన "ఛలో ఢిల్లీ" ధర్నాలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు పిలుపు మేరకు హనుమకొండ జిల్లా నుండి పెద్ద ఎత్తున నాయకులు పాల్గొన్నారు. పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి నేతృత్వంలో వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావుతో పాటు హసన్‌పర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, మార్కెట్ ఉపాధ్యక్షుడు తిరుపతి, తోకల లక్ష్మారెడ్డి, వట్టే శ్రీనివాస్ రెడ్డి, మదన్ గౌడ్, శ్రీరాములు, బండ రత్నాకర్ రెడ్డి, చిర్ర విజయ్ కుమార్ గౌడ్, జన్ను రవి, బలుసుకురి శ్రీనివాస్, చంటి రెడ్డి, జగన్ మోహన్ రెడ్డి, భూక్య రాజు, భగత్, చరణ్ తేజ, సంతోష్, సురేందర్, వీసం సురేందర్ రెడ్డి, రమేష్, నవీన్, సునీల్, కార్పొరేటర్లు దేవరకొండ అనిల్, జక్కుల వెంకటేశ్వర యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ - బీసీల హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం తక్షణమే 42 శాతం రిజర్వేషన్ బిల్లు ఆమోదించాలని డిమాండ్ చేశారు.

# సిపిఐ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి..!

**- కమలాపూర్ లో పోస్టర్ ఆవిష్కరించిన సిపిఐ నేతలు**

**- హాజరైన రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్**

**- చలో మేడ్చల్ సభలకు కార్యకర్తలు తరలి రావాలి..!**



**కమలాపూర్ ఆగస్టు 06 ప్రజా జ్యోతి న్యూస్:**
సిపిఐ పార్టీ తెలంగాణ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కామ్రేడ్ ఆదరి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. బుధవారం హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఆదరి శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల్లో తెలంగాణ రాష్ట్రంలో సిపిఐ పార్టీ పేద బడుగు బలహీన వర్గాల కోసం పని చేసిందని, అట్టడుగు వర్గాల హక్కుల కోసం అనుక్షణం ఉద్యమాలు చేపట్టిందని గుర్తు చేశారు. ఈనెల 20 నుండి మేడ్చల్ జిల్లాలో జరిగేటువంటి మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కమలాపూర్ మండలం నుండి పెద్ద ఎత్తున సిపిఐ కార్యకర్తలు తరలి రావాలని సిపిఐ, అనుబంధ సంఘాలకు పిలుపునిచ్చారు. తెలంగాణ స్వరాష్ట్ర సాధన ఉద్యమంలో సిపిఐ పార్టీ పనిచేసిన తీరును గుర్తు చేసుకున్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో వేలాదిమంది కమ్యూనిస్టు నేతలు ప్రాణాలను లెక్కచేయకుండా అసువులు బాసారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి నకిర్త ఓదెలు, జిల్లా కార్యవర్గ సభ్యులు జక్కు రాజు గౌడ్, ధర్మల రామ్మూర్తి, జేరిపోతుల లచ్చయ్య, వసుకుల ఇందిరా, పల్లెపు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఉపాధ్యాయుల చేయుత

**12 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసిన ఎల్కతుర్తి మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు**

**మృతుని పిల్లల ఉన్నత చదువులకు అన్ని విధాలుగా ఆదుకుంటాం.**

**మోడల్ స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ లలిత, చైర్మన్ జననీ.**



**ఎల్కతుర్తి ఆగస్టు 6 (ప్రజా జ్యోతి)**
మండలంలోని చింతలపల్లి గ్రామంలో నిరుపేద కుటుంబమైన కందుకూరి వీరభద్రయ్య పెద్దల్లుడు రాపాక రమేష్ (30) ఇటీవలే అనారోగ్యముతో మృతిచెందగా విషయం తెలుసుకోని వారి కుటుంబానికి 12 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించినారు ఎల్కతుర్తి మోడల్ స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ లలిత వారి ఉపాధ్యాయ బృందం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రమేష్ అనారోగ్యంతో మరణించడం బాధాకరమైన విషయం అని అన్నారు మా ప్రభుత్వ మోడల్ స్కూల్ లో చదువుకుంటున్న వారి పిల్లల ఉన్నతమైన చదువులకు ఆర్థికంగా అన్ని విధాలుగా కృషి చేస్తామని మృతుని భార్య మమతకు హామీ ఇచ్చారు మృతుడు రాపాక రమేష్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడు వారి కుటుంబానికి మనోధైర్యాన్ని ఇవ్వాలని వేడుకున్నారు ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ లలిత తో పాటు మోడల్ స్కూల్ చైర్మన్ జననీ ఉపాధ్యాయులు గ్రామ సమైక్య సంఘం వివో ఏ మహమ్మద్ అమీనా గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

# ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల వేళ బీజేపీ మహా సంపర్క్ అభియాన్

**హసన్‌పర్తి, ఆగస్టు-06(ప్రజాజ్యోతి):**



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా బీజేపీ చేపట్టిన మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని హసన్‌పర్తి మండలం బైరాన్‌పల్లిలో ముమ్మరంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు మారం తిరుపతి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం గ్రామం లో జరిగింది. బైరాన్‌పల్లి ఎంపీటీసీ ప్రబారి గుర్రాల చంద్రమౌళి నేతృత్వంలో కరపత్రాలు, స్టిక్కర్లు ఆవిష్కరిం చి, బూత్ అధ్యక్షులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజలకు బీజేపీ సిద్ధాంతాలు, లక్ష్యాలను వివరించారు. గ్రామంలోని ప్రతి ఇంటికి పార్టీ సందేశం చేరేలా సూచనలు ఇచ్చినట్లు సమాచారం. ఈ సందర్భంగా రాష్ట్ర కిసాన్ మోర్చా నాయకుడు, మాజీ ఎంపీటీసీ పెద్ది మహేందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి చల్లకొండ ప్రభాకర్ రెడ్డి, మాజీ డివిజన్ అధ్యక్షుడు జీల సురేష్ యాదవ్, మండల కార్యదర్శి దాది మధుసూదన్, బూత్ అధ్యక్షులు వీరమల్ల ప్రమోద్ రెడ్డి, మొడెం రమేష్ తదితర నాయకులు, పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో అడ్డగోలుగా కుక్కల బెడద

**పట్టించుకోని సంబంధిత అధికారులు.**



**ఎల్కతుర్తి ఆగస్టు 6 (ప్రజా జ్యోతి)**
ఎల్కతుర్తి మండల కేంద్రంలో కుక్కలు పదుల సంఖ్యలో ప్రతి వాడ వాడకు వీర విహారం చేస్తూ ప్రజలను గాయపరుస్తున్నాయి. బుధవారం సుందరయ్య కాలనీ సిఐ ఆఫీస్,మార్కెట్ కమిటీ సమీపంలో కస్తూర్బా పాఠశాలలో ఉపాధ్యాయురాలు దామెర గ్రామానికి చెందిన జర్రిపోతుల అరుణ భర్త రమేష్ ఇద్దరు దంపతులు బండిమీద వెళుతున్న క్రమంలో కుక్కలు బండికి అడ్డు పడడంతో ఇద్దరు దంపతులు బండి పై నుండి కిందపడి తీవ్ర గాయాలు అయ్యాయి, వారిని చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ప్రతిరోజు కుక్కలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని అధికారులకు చెప్పినప్పటికీ పట్టించుకోవడంలేదని గ్రామస్తులు కాలనీవాసులు తెలియజేస్తున్నారు.

# మొరిపిరాల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ కార్యకర్తలు



**రాయపర్తి ఆగస్టు 6 ప్రజా జ్యోతి**

వరంగల్ జిల్లా రాయపర్తి మండలంమొరిపిరాల గ్రామానికి చెందిన 20 మంది యాదవులు బీఆర్ఎస్‌కు గుడ్‌బై చెప్పి ఝాన్సి రెడ్డి సమక్షంలో బుధవారం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.మహబూబాబాద్ జిల్లా తొర్రురు మండలంలోని చెర్లపాలెం గ్రామంలో రాయపర్తి మండలం మొరిపిరాల గ్రామానికి చెందిన యాదవ కులస్తులు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి సమక్షంలో బుధ వారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ గ్రామ అభివృద్ధికి బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎటువంటి సహకారం లభించకపోవడం, పార్టీ నాయకుల నిర్లక్ష్యంతో గ్రామస్తులు నిరాశకు గురవ్వడం వంటి అంశాలను గుర్తించి, కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలోనే తమ సమస్యలకు పరిష్కారం దొరకుతుందని నమ్మి ఈ యువకులు, రైతులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.ఈ సందర్భంగా ఝాన్సి రాజేందర్ రెడ్డి వారిని కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తూతెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42% రాజకీయ ప్రాతినిధ్యం కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతర పోరాటం చేస్తోంది. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, బీసీల ఎదుగుదల కోసం కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత గౌరవం లభిస్తుంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత బీసీలకు పూర్తి న్యాయం జరుగుతుందనీ అని హామీ ఇచ్చారు. కొత్తగా కాంగ్రెస్ పార్టీలో చేరిన యాదవ కులస్తులు మాట్లాడుతూ,మేము ఎన్నో సంవత్సరాలు బీఆర్ఎస్ పార్టీకి పని చేశాము. కానీ మాకు న్యాయం జరగలేదు. గ్రామ సమస్యలు ఎవరూ పట్టించుకోలేదు. కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడుతుంది కాబట్టి మేము పార్టీ మారాలని నిర్ణయించుకున్నామ అని తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు హమ్య నాయక్ కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి నాయకులు, యువజన నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు, గ్రామ పెద్దలు పాల్గొని కొత్తగా పార్టీలో చేరిన యాదవులకు అభినందనలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి యాత్రలో భాగస్వాములుగా మారిన వారికి పార్టీలో అన్ని రకాల అవకాశాలు కల్పిస్తామని నాయకులు హామీ ఇచ్చారు.కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలలో నమ్మకం పెరుగుతోందని, భవిష్యత్‌లో మరిన్ని గ్రామాల నుండి బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ముందుకు వస్తారని నేతలు ధీమా వ్యక్తం చేశారు.

# జయశంకర్ ఆశయాలను కొనసాగించాలి

## తొర్రూరు మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్

**తొర్రూరు, ఆగస్ట్ 6 ( ప్రజా జ్యోతి)**



జయశంకర్ ఆశయాలను కొనసాగించాలని మున్సిపల్ కమిషనర్ వక్కల శ్యాంసుందర్ అన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో జయశంకర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా, ఉద్యమమే ఊపిరిగా జీవించిన తెలంగాణ ఉద్యమ చుక్కాని ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అని అన్నారు. తెలంగాణ భావజాలవ్యాప్తికే తన జీవితాన్ని ధారబోసిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని కొనియాడారు. తెలంగాణ మలిదశ ఉద్యమానికి అనునిత్యం అండగా ఉండి తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను చేసేందుకు కడదాక పోరాడిన ఉద్యమకారుడు ప్రొఫెసర్ జయశంకర్ అనిగుర్తు చేసుకున్నారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కాపాడటానికి జయశంకర్ సార్ ఉద్యమ స్ఫూర్తిని, సిద్ధాంతాలను భావితరాలకు అందించాల్సిన ఆవశ్యకత ఇప్పుడు ఎంతగానో ఉంది. దీనికి తెలంగాణ వాదులందరూ కంకణబద్ధులై ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఇన్చార్జి మేనేజర్ కట్ట స్వామి, వార్డ్ ఆఫీసర్లు మున్సిపల్ సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

# నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు

**మరిపెడ,ఆగస్టు06(ప్రజాజ్యోతి)**



మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రవి ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగుల దినోత్సవం ఆగస్టు 11 వ తారీకు జరిగే కార్యక్రమం గురించి మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ కుమార్,ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి,ఎంపీవో సోమ్లాల్ హాజరు అయ్యారు.డాక్టర్ రవి మాట్లాడుతూ.. నులిపురుగుల నివారణకు మరిపెడ మండలం పరిధిలో 1-19 సంవత్సరాలు ఉన్నా 20862మంది పిల్లలకు ఆల్బెండాజోలు టాబ్లెట్ ఇవ్వడం జరుగుతుందని వివరించారు. నులిపురుగులు ఉన్నా పిల్లలు తరుచుగా కడుపు నొప్పి చెప్పడం, ఆకలి మందగించడం,చదువు పై శ్రద్ధ తగ్గడం,రక్త హీనత, బరువు తగ్గడం,ఎదుగుదల లేకపోవడం వంటి లక్షణాలు కనిపించడం జరుగుతుంది.ఈ కార్యక్రమం పీహెచ్ఎన్ఓ మంగమ్మ హెల్త్ సూపెర్వైసోర్ కృష్ణ, పల్లె దవాఖాన సిబ్బంది,ఐసీడీస్ సూపెర్వైసోర్ ఉష,టీచర్స్,పంచాయతీ కార్యదర్శులు,అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.

# కడియం జోలికొస్తే కనుకరించేది లేదు

**కమిషన్ల రాజయ్య ఖబర్దార్ మాజీ జెడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి**

**స్టేషన్ కు అభివృద్ధి మాస్టారు కడియం శ్రీహరి**

**లింగాల గణపురం, ఆగస్టు, 6 (ప్రజాజ్యోతి)**



మండలంలోని గౌడ కమ్యూనిటీ హాల్లో లింగాల గణపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొల్లూరి శివకుమార్ ఆధ్వర్యంలో పత్రికా సమావేశం నిర్వహించారు ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు లింగాల గణపురం మండల మాజీ జెడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాల పట్ల అవగాహన లేక అసత్య ప్రచారాలకు తెరలేపుతున్న ప్రతిపక్ష నేతలకు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అతికొద్ది కాలవ్యవధిలో ప్రజలకు అందుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాల పట్ల అవగాహన లేక బురద జల్లుతున్నారని ఎన్నికల సమయంలో ప్రకటించిన హామీలతో పాటు ప్రకటించని మరెన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతుందని మరి ముఖ్యంగా మా నియోజకవర్గ అభివృద్ధికి నియోజకవర్గ ప్రజలపై ఉన్న ప్రేమతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుములు రేవంత్ రెడ్డి నీ స్వయాన నియోజకవర్గ అభివృద్ధికి నిధులు విడుదల చేయాలని వారి చేతిలో మీదుగా శంకుస్థాపన చేయించి స్టేషన్ఘన్పూర్ ను అభివృద్ధి పథంలో నడిపిస్తున్న మా ఎమ్మెల్యే పై స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య అనుచిత వ్యాఖ్యలు ఖండిస్తున్నామని ఏ పార్ట్ చెప్పుకోలేని దృష్టిలో మా కడియం శ్రీహరి లేరని స్వయానా రాష్ట్ర ముఖ్యమంత్రి ఆహ్వానం మేరకు నియోజకవర్గ అభివృద్ధికి ప్రజలు వారిపై నమ్మకంతో గెలిపించుకున్న వారికి అభివృద్ధి సంక్షేమ పథకాలు అందించే క్రమంలో ముందు వరుసలో ఉండాలని కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న కడియం శ్రీహరిని ప్రజలు ఆశీర్వదిస్తున్నారని నీలాగా అధికారాన్ని పార్టీ బలాన్ని ఉపయోగించి కమిషన్లు స్త్రీలపై బలాత్కారాలు చేసే స్వభావం కడియం శ్రీహరి కి లేదని నీతి నిజాయితీకి మారుపేరు మా నియోజకవర్గ ఎమ్మెల్యే అని ఉప ఎన్నిక వస్తుందని పగటి కలలు కంటూ ప్రజలను ప్రలోభ పెడుతున్నావ్ అని మండిపడ్డారు. కడియం శ్రీహరి జోలికొస్తే ఇకపై ఊరుకునేది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు నీలం మోహన్, శ్రీలత రెడ్డి, జిడికల్ దేవస్థాన చైర్మన్ ఎలా మూర్తి,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కీసర దిలీప్ రెడ్డి, బొల్లంపల్లి నాగేందర్, దూసరి గణపతి, బూడిద సదానందం, బసవ గాని అనిల్ గౌడ్, అశోక్, జనగామ ఉపేందర్,యూత్ నాయకులు చిటకోరు సంపత్, దాసరి స్వామి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్, హాస్టల్ తనిఖీ

**చిట్యాల(ప్రజాజ్యోతి) ఆగస్టు 6**



మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ కళాశాల, బాలికల వసతి గృహాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని విద్యార్థుల ప్రగతి, బేస్ లైన్ టెస్ట్ పరీక్ష పత్రాలు, ఉపాధ్యాయుల రికార్డులు, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఉత్తమ బోధన అందించాలని, పేరెంట్స్ టీచర్ సమావేశాలు తప్పనిసరిగా నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం మోడల్ స్కూల్ బాలికల వసతి గృహాన్ని సందర్శించి స్టోర్ రూమ్ లోని సరుకులను పరిశీలించారు. గదుల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించారు. విద్యార్థుల కోసం అసౌకర్యం కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. పలు రకాల సమస్యలు తెలుసుకుని వెంటనే పరిష్కరిస్తానని తెలిపారు. ఎంఈవో కోడెపాక రఘుపతి, ఏఎంవో లక్ష్మణ్, జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ రాజగోపాల్, జీసీడీవో శైలజ, గోరికొత్తపల్లి ఎంఈవో రాజు, టెక్నికల్ పర్సన్ మహేందర్ ప్రిన్సిపాల్ రమేష్, ఎమ్మార్సీ సిబ్బంది హరీష్, నరేష్, రాజు తదితరులు పాల్గొన్నారు

# భూ సమస్యల పరిష్కారంలో ముందుండాలి

**మహాముత్తారం,ఆగస్టు 6 ప్రజాజ్యోతి**



భూ సమస్యల పరిష్కారంలో ముందుండాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) అశోక్ కుమార్ అన్నారు.బుధవారం కాటారం సబ్ కలెక్టర్ మయంక్ సింగ్ తో కలిసి మహాముత్తారం తహశీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. భూభారతి సంబంధిత సమస్యలపై సమీక్షించారు. దరఖాస్తులను సకాలంలో పరిష్కరించడంలో ముందుండాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఎమ్మార్వో దండు శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలి

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి



**దామెర, ఆగస్టు 06 (ప్రజాజ్యోతి):**
స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం నియోజకవర్గంలోని దామెర మండల పరిధిలోని ఊరుగొండ గ్రామంలో మండల అధ్యక్షులు వేల్పుల రాజ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన "ఇంటింటికి బిజెపి - ప్రతి ఇంటికి పోలింగ్ బూత్ అధ్యక్షుడు" 'మహా సంపర్క్ అభియాన్' కార్యక్రమానికి ముఖ్య అతిథిగా "బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి" పాల్గొని గ్రామీణ వికాసం బిజెపితోనే సాధ్యం అనే నినాదంతో గడప గడపకు వెళ్లి 11 ఏళ్ల మోదీ పాలనలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో మార్పురాలే, బతుకులు మారలే అని, కాంగ్రెస్, బిఆరెస్ దొందూ దొందే అని, అవినీతికి కంచుకోట కాంగ్రెస్, అవినీతిపై కట్టిన కోట బీఆరెస్, స్థానిక ఎన్నికలు నిర్వహించకుండా రాజ్యాంగ స్ఫూర్తిని కాలరాసిన కాంగ్రెస్ తమ పదవికాలం ముగిసినా, ఇంకా పెండింగ్ బిల్లులు కోసం నిరీక్షిస్తున్న సర్పంచులు.. కాంగ్రెస్ నాయకుల అనుచరులకే ఇందిరమ్మ ఇళ్ళు.. విద్యుత్ కోతలు, అసంపూర్ణ ధాన్య సేకరణ, కౌలు రైతు భరోసా లేకపోవడంతో అన్నదాతల అష్టకష్టాలు. 2500/- ఆర్థిక సాయం, ఉచిత స్కూటీలు, కల్యాణలక్ష్మి, తులం బంగారం కోసం ఆడబిడ్డల ఎదురుచూపులు. గ్రామీణ అభివృద్ధిని గాలికొదిలేసిన కాంగ్రెస్ అని ఆయన అన్నారు. సాగు చేసే రైతు బాగు కోరుతూ 31.2 లక్షల మందికి పెట్టుబడి సాయం అంధిచింది బిజెపి. అన్నదాతపై ఎరువుల భారం తీరుస్తూ 40,000/- కోట్ల సబ్సిడీలు అంధిచిన బిజెపి. పండించిన ప్రతి గింజను కొంటూ వరి ధాన్య సేకరణపై 11ఏళ్లలో రూ. 1.5 లక్షల కోట్లు వెచ్చిచింది బిజెపి. అంత్యోదయ లక్ష్యంతో 5.67 లక్షల కుటుంబాలకు చెందిన 1.9 కోట్ల మంది లబ్దిదారులకు ఉచిత బియ్యం పంపిణీ చేసి అందరి ఆకలి తీర్చింది బిజెపి. గ్రామీణ జీవనోపాధి మెరుగుపర్చడం కోసం 56 లక్షల మందికి పని కల్పించి 22,000/- కోట్లు వెచ్చించింది బిజెపి. చట్టసభల్లో 33% రిజర్వేషన్లు, ట్రిపుల్ తలాక్ రద్దు వంటి కీలక నిర్ణయాలతో సాకరమైన మహిళా సాధికారత. గ్రామభివృద్ధి విషయంలో మహాత్మా గాంధీ ఆశయాలు నెరవేరాలన్నా.. మోదీ సంకల్పం సాకారం కావాలన్న.. అంకితభావం ఉన్న నాయకుడు ఉండాలి. చిత్తశుద్ధితో పని ప్రతి నాయకుడు, కార్యకర్తలు అంకితభావంతో పార్టీ పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గురిజాల శ్రీరామ్ రెడ్డి,జిల్లా కౌన్సిల్ సభ్యులు పావుడాల మధుకర్, మండల ప్రధాన కార్యదర్శి గండు ముఖేష్, మండల ఉపాధ్యక్షులు దామసాని మనోజ్ రెడ్డి, శక్తి కేంద్ర ఇన్చార్జ్ గోగుల సమ్మిరెడ్డి, గండు పరశురాం, బూత్ అధ్యక్షులు చెల్పురి రాజు, సాంబార్ చరణ్, గండు అన్వేష్, స్థానిక సంస్థల మండల కన్వీనర్ గంకిడి బుచ్చిరెడ్డి, బీజేవైఎం సోషల్ మీడియా కన్వీనర్ ముత్యాల రాజశేఖర్, నూకల రవీందర్, బిజెపి నాయకులు మల్లాడి రాజి రెడ్డి, గునిశెట్టి శివ, విగ్నేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వంట కార్మికుల సమస్యలను పరిష్కరించాలి..!

## ఎం ఆర్ సి ముందు నిరసన తెలిపిన వంట కార్మికులు

## సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమిస్తాం: ధర్ముల రామ్మూర్తి

**కమలాపూర్ ఆగస్టు 6 ప్రజా జ్యోతి న్యూస్**
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం అన్యాయం చేస్తుందని సిపిఐ నేత ధర్ముల రామ్మూర్తి తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలో ఎం ఆర్ సి భవనం ముందు నిరసన తెలిపారు. గత 23 సంవత్సరాలుగా మధ్యాహ్నం భోజన కార్మికులను వెట్టి చాకిరి చేపిస్తూ వారిని వారి కుటుంబాలను ఆగం చేసిందని దుయ్యబట్టారు. ప్రభుత్వ ఉద్యోగులుగా వారిని గుర్తించి అన్ని బెనిఫిట్స్ అందేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వం ఒక బియ్యం మాత్రమే ఇచ్చి మిగతావన్నీ వారిని సమకూర్చమంటే ఎక్కడి నుండి డబ్బులు తెస్తారని జీతాలు రాక తెచ్చిన నిత్యావసర వస్తువులు డబ్బులు చెల్లించక ఇక్కట్లు పడుతున్నారని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి టీఏపీఎఫ్ ఇవ్వాలన్నారు. తమ సమస్యలను తెలిపేందుకు




నిరసనకు పిలుపునిస్తే పోలీసులు మధ్యాహ్న భోజన కార్మికులను అరెస్టు చేయడం అప్రజాస్వామికం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. వంట కార్మికుల సమస్యలను పరిష్కరించకుంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని తెలిపారు. సిపిఐ మండల కార్యదర్శి ఓదెలు, వంట కార్మికుల నేతలు వసుకుల ఇందిరా, పల్లెపు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# జయశంకర్ జయంతి వేడుకలు

## మున్సిపల్ కమిషనర్ సుష్మ

**పరకాల,ఆగస్టు 06, (ప్రజా జ్యోతి):**
తెలంగాణ సిద్ధాంతకర్త స్ఫూర్తి ప్రధాత ఆచార్య కొత్తపెల్లి జయశంకర్ జయంతి వేడుకలను పరకాల మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ సుష్మ ఆధ్వర్యంలో కార్యాలయ సిబ్బంది నిర్వహించారు. జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఆయన ఆశయాలను గుర్తు చేసుకున్నారు.

**తడి పొడి చెత్త సేకరణపై అవగాహన కార్యక్రమాలు**
పరకాల పురపాలక సంఘం లో నిరంతరం పారిశుద్ధ నిర్వహణలో భాగంగా పట్టణంలోని అన్ని వార్డులలో మహిళలకు తడి పొడి చెత్త వేరు చేసి ఇవ్వడం వలన కలిగే ప్రయోజనాల గురించి కమిషనర్ వివరించడం జరిగింది. విలీన గ్రామాలైన రాజుపేట, సీతారాంపురం గ్రామాలలో దోమల నివారణ కొరకు దోమల మందు పిచికారి చేయడం అలాగే పాగింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాలలో కమిషనర్ తో పాటు సానిటరీ జవాన్లు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కారణజన్ముడు ఆచార్య జయశంకర్

**భీమదేవరపల్లి ,ఆగస్టు 6 (ప్రజా జ్యోతి):**
స్వరాష్ట్ర సాధనే ధ్యేయంగా తొలితరం తెలంగాణ ఉద్యమంలో తుపాకీ తూటాలకు ఎదురొడ్డి నిలబడి పోరాడిన విద్యావేత్త ఆచార్య కొత్తపెల్లి జయశంకర్ సార్ అన్నారు. బుధవారం మండలంలోని ముల్కనూర్ ప్రజా గ్రంథాలయం వద్ద ఆచార్య జయశంకర్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా మండల జేఏసీ నాయకులు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటులో ప్రముఖ కీలక పాత్ర వహించిన ఆచార్య జయశంకర్కు ఘన నివాళులు అర్పించారు. జయంతి సందర్భంగా హనుమకొండ నగరంలోని బాలసముద్రం ఏకశిలా పార్క్ నందు హనుమకొండ జిల్లా విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం పక్షాన ఘన నివాళి అర్పించడం జరిగినది .ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ మాతృ సంఘం ప్రధాన సలహాదారు, ఉమ్మడి వరంగల్ జిల్లా వోపా అధ్యక్షులు సంబోజు మోహన్ మాట్లాడుతూ ఆచార్య జయశంకర్ తన జీవిత పర్యంతం ఆజన్మ బ్రహ్మచారిగా తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు అహర్నిశలు కృషిచేసినారని వారిని స్మరించుకోవడం నిజమైన నివాళి అని తెలిపినారు ఆచార్య జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి వారి సేవలు చిరస్మరణీయమని ఈ సందర్భంగా కొనియాడినారు . ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు దేగల సారయ్య, కాంగ్రెస్ నాయకులు కొలుగూరి రాజు, డాక్టర్ ఎదులపురం తిరుపతి, ఆచార్య జయశంకర్ సార్ విగ్రహానికి హనుమకొండ జిల్లా విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ మాతృ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీరామోజు నాగాసోమేశ్వర్, రాష్ట్ర సంఘ కార్యదర్శి సిద్ధోజు వీరన్న, జిల్లా సంఘ ఆర్గనైజింగ్ సెక్రటరీ అడ్లూరి మల్లికార్జున్, పెద్దోజు ప్రభాకర్, జయశంకర్ సార్ కుటుంబ సభ్యులు తదితర నాయకులు పాల్గొని నివాళులు అర్పించినారు.

# డ్రగ్స్ లేని సమాజం, విద్యార్థుల వల్లనే సాధ్యం

**శాయంపేట ఆగస్టు 6 ప్రజాజ్యోతి :**






డ్రగ్స్ లేని సమాజాన్ని నిర్మించగలిగేది విద్యార్థుల వల్లనే సాధ్యమని కాట్రపల్లి సి యస్ ఐ బి జె యం ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ అనిల్ కుమార్ అన్నారు. బుధవారం మండలం లోని కాట్రపల్లి సీఎస్ఐ బిజిఎం ఉన్నత పాఠశాలలో డ్రగ్స్ నిర్మూలన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ లక్ష్మణ్ పాల్గొని మాట్లాడుతూ డ్రగ్ మహమ్మారిని ఎదిరించాలంటే ఉపాధ్యాయులు మరియు తల్లి తండ్రులు చెప్పే మంచి మాటలను ఎప్పుడూ పాటించాలని అన్నారు. మత్తు పదార్థాల జోలికి పోకూడదని అది మీ జీవితానికి హాని కలుగజేస్తుంది విద్యార్థులకు తెలియజేశారు. అదేవిధంగా పాఠశాల ప్రిన్సిపాల్ విద్యార్థిని విద్యార్థులతో డ్రగ్స్ నిర్మూలనకు సంబంధించిన ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమములో పోలీసు బృందం, పాఠశాల ఉపాధ్యాయులు రాజునాయక్, రాజన్న, బిజయ్, సత్యం, ప్రవళిక, శైలజ, మౌన్య, ఉమ, శృతి, జెస్విన్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# హసన్ పర్తి ఎంపీడీవోకు సన్మానం చేసిన జయగిరి గ్రామస్తులు

**హసన్ పర్తి, ఆగస్టు-06(ప్రజాజ్యోతి):**



హసన్పర్తి మండలంలోని జయగిరి గ్రామంలో మంగళవారం ఇందిరమ్మ లబ్ధిదారులకు ముగ్గులు పోసే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీడీవో చంద్రగిరి రవి మాట్లాడుతూ..లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసుకోవాలన్నారు. ప్రభుత్వ సహకారం పూర్తిగా అందుబాటులో ఉంటుందన్నారు. కార్యక్రమ అనంతరం ఎంపీడీవో చంద్రగిరి రవిని గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు రామంచ ప్రభాకర్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రవి గౌడ్, గ్రామ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జనగాని సంతోష్, కిసాన్ సెల్ అధ్యక్షుడు ఆలేటి కుమారస్వామి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గీకురు కోమల, గట్టు స్వామి, పిట్టల రామస్వామి, జనగాని రమేష్, కొంగోటి మొగిలి, పల్లె కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ సన్మానించిన విద్యార్థి నాయకులు

**నర్సంపేట/ఆగస్టు 06/ప్రజాజ్యోతి**

ఇటీవల డాక్టరేట్ అందుకున్న గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ డా. వేములపల్లి సుబ్బారావును మంగళవారం విద్యార్థి నాయకులు సన్మానించారు. ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నప్పుడే పేద పిల్లల పైన ప్రేమ చూపుతూ పిల్లల బంగారు భవిష్యత్తు తీర్చిదిద్దిన పేద పిల్లల కోసం ఇంకెన్నో సామాజిక సేవలు అందించాలని నిరంతరం ప్రజలపై ప్రేమ చూపుతూ కార్పొరేట్ స్థాయిలో పేద పిల్లలకు విద్యను అందిస్తూ తక్కువ ఫీజులతో విద్యను అందిస్తున్నారన్నారు. పాఠశాలలో చదువుతున్న తల్లిదండ్రులు కోల్పోయిన పిల్లల కు ఉచితం విద్యను అందిస్తూ ఖానాపురం, నర్సంపేటలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించి పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నందుకు ఇటీవల కేంద్ర ప్రభుత్వం



డాక్టరేట్టును సుబ్బారావు అందచేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు టీ ఎన్ ఎస్ ఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు దారావత్ సుభాష్ నాయక్, సేవాలాల్ సేన వరంగల్ జిల్లా అధ్యక్షులు సంతోష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# తీజ్ పండుగ ఉత్సవాలలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు శ్రీనివాస్ రెడ్డి

**రాయపర్తి ఆగస్టు 6 (ప్రజాజ్యోతి**

రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు బుధవారం వరంగల్ జిల్లా రాయపర్తి మండలం శివరామాపురం గ్రామం సుభాష్ తండా లో స్థానిక నాయకులు, తండా ప్రజల పిలుపు మేరకు తీజ్ పండుగ ఉత్సవాలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి. మరియు బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మునవత్ నర్సింహా నాయక్, మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, మాజీ వైస్ ఎంపీపీ ఎనగందుల యకనరాయణ, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, ఐత రామ్ చందర్ ఫౌండేషన్ ప్రతినిధులు లేతకుల మధుకర్ రెడ్డి, పెరటి యాదవ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్, కోలా సంపత్ గ్రామ పార్టీ అధ్యక్షులు భూక్య జగన్,మండల పార్టీ ముఖ్య నాయకులు



బొద్దు రంగయ్య, గబ్బేట యాకయ్య, సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, ఉబ్బని సింహాద్రి, ఐత రాజు, బల్లెం యాదగిరి, ఉబ్బని మధు, చందు లక్ష్మన్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి సైబర్ వారియర్ లాగా ఉండాలి

**మహిళా ఎస్సై హేమ**

**చిట్యాల( ప్రజా జ్యోతి ) ఆగస్టు 6,**

ప్రతి విద్యార్థి సైబర్ వారియర్ లాగా ఉండాలని చుట్టూ ఉన్నవారికి సైబర్ నేరాల పై అవగాహన కల్పించాలని మహిళా ఎస్సై హేమ అన్నారు. బుధవారం మండలంలోని వివేకానంద పాఠశాలలో సైబర్ నేరాలపై అవగాహన, సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై హేమ మాట్లాడుతూ సోషల్ మీడియా కి విద్యార్థులు దూరంగా ఉండాలని అన్నారు. సోషల్ మీడియాలో తమ వ్యక్తిగత సమాచారాన్ని ఉంచరాదని అన్నారు. మొబైల్ లోని ప్రైవసీ మోడ్ ఆన్ చేసి ఉంచాలన్నారు. తెలియని వ్యక్తులతో పరిచయాలు పెంచుకోరాదని తెలిపారు. ఏపీకే ఫైల్స్ ని డౌన్లోడ్ చేయకూడదని ఎవరైనా సైబర్ నేరాలకు గురి అయితే 1930 నెంబర్ కి కాల్ చేయాలని కోరారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ గొల్ల సతీష్ కానిస్టేబుల్స్ రంజిత్ రమణలు ఉన్నారు



# జయశంకర్ 91వ జయంతి వేడుకలు



**చిట్యాల( ప్రజా జ్యోతి) ఆగస్టు 6**

మండల విశ్వ బ్రాహ్మణ (విశ్వకర్మ) ఐక్య సంఘం అధ్వర్యములో అంబేద్కర్ చౌరస్తాలో బుధవారం రోజు జయశంకర్ సార్ 91 వ జయంతిని ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి జిల్లా విశ్వబ్రాహ్మణ వర్కింగ్ ప్రెసిడెంట్ శృంగారపు రంగాచారి హాజరైన అనంతరం . మాట్లాడుతూ జయశంకర్ తెలంగాణ ఉద్యమానికి ప్రాణం పోసిన మహానుభావుడు ఆయన ఆలోచనలు,పోరాటం మనకు మార్గదర్శకంగా నిలిచాయన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రా హ్మణ మండల అధ్యక్షులు మొగులోజు భగవత్ చారి, వర్కింగ్ ప్రెసిడెంట్ పోతుగంటి చంద్రమౌళి చారి, ఉపాధ్యక్షుడు పోలోజు సంతోష్ ప్రధానకార్యదర్శి చిలుముల రాజామౌళిచారి, కోశాధికారి కల్వచర్ల కృష్ణమూర్తి, చిట్యాల టౌన్ ఉపాధ్యక్షులు చిలుముల రమణాచారి గ్రామ నాయకులు, ములుకోజు రమేష్, ఇంద్రాల రమేష్ చారి, పోతుగంటి కళ్యాణ్, శృంగారపు రామ్ కుమార్, కందాల స్వరూప, ఉప్పుల రాజేందర్,కిషోర్, రామ్, సురేష్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులతో స్పెషల్ ఆఫీసర్ వసుంధర దేవి

**చిట్యాల(ప్రజాజ్యోతి) ఆగస్టు 6**



మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ స్పెషల్ ఆఫీసర్ వసుంధర దేవి పర్యవేక్షణ నిమిత్తం సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులతో స్పెషల్ ఆఫీసర్ వసుంధర దేవి ముచ్చటించారు. విద్యార్థులకు పలు విషయాలలో గూర్చి వివరించారు. ప్రభుత్వ కళాశాలలో విద్యను బలోపేతం చేయడం కోసం తీసుకోవలసిన సూచనలను కళాశాల లెక్చరర్ లకు వివరించారు 10వ తరగతి చదివిన విద్యార్థులు అందరూ తప్పనిసరి కళాశాలలో చేరే విధంగా కృషి చేయాలని, అడ్మిషన్లను పెంచాలని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ వసుంధర దేవి కళాశాల ప్రిన్సిపల్ బి శ్రీదేవి కళాశాల లెక్చరర్లు నాన్ టీచింగ్ స్టాఫ్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా జయశంకర్ జయంతి వేడుకలు

**తొర్రూరు, ఆగస్ట్ 6 (ప్రజాజ్యోతి)**



తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు బుధవారం తొర్రూర్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ఆత్మగౌరవం కోసం జీవితాంతం పోరాడిన ప్రొఫెసర్ ఆచార్య జయశంకర్ గారి జయంతిని విగ్రహ ప్రతిష్టాపన కమిటీ అధ్యక్షులు దేవరకొండ క్రిష్ణ ప్రసాద్ ప్రధాన కార్యదర్శి సిరికొండ విక్రం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరయ్యారు. ఈసందర్భంగా పట్టణంలోని అన్నారం రోడ్డులో ఉన్న జయశంకర్ సర్కిల్ వద్ద ఆయన విగ్రహానికి దయాకర్ రావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఆచార్య జయశంకర్ సార్ జీవితమంతా విద్యారంగానికి, తెలంగాణ ప్రజల హక్కుల సాధనకే అంకితమయ్యారు. ఆయన కలలు కన్న తెలంగాణను గౌరవంగా ముందుకు తీసుకెళ్లే బాధ్యత మనందరిపై ఉంది అని పేర్కొన్నారు. జయశంకర్ ఆలోచనలు, సిద్ధాంతాలు కొత్త తరం యువతకు స్ఫూర్తిగా నిలవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్ తొర్రూర్ బి ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సీతారాములు , రామిని శ్రీను ,కుర్ర శ్రీనివాస్ ,అంకుష్ ప్రదీప్ రెడ్డి ,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలతోనే పిల్లలకు వ్యాధి నిరోధకత

**డిప్యూటీ డెమో వరంగల్ అనిల్ కుమార్**

**నర్సంపేట/ప్రజాజ్యోతి**



నర్సంపేట మండలంలోని ఇటుకాలపల్లి పల్లె దావఖానలో తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా డిప్యూటీ డెమో అనిల్ కుమార్ మాట్లాడుతూ... ప్రసవం అయిన గంటలోపు ముర్రుపాలు బిడ్డకు పట్టించాలన్నారు. తల్లిపాల వల్ల బిడ్డకు తల్లికి మధ్య అనుబంధం పెరుగుతుందన్నారు. ఏడు నెలల నుండి రెండు సంవత్సరాల వరకు తల్లిపాలతో పాటుగా అదనపు ఆహారం ఇవ్వాలన్నారు. తల్లిపాలు పిల్లల ఎదుగుదలకు, మానసిక అభివృద్ధికిదోహదపడుతుందన్నారు.బిడ్డకు పాలు ఇవ్వడం వలన బాలింతలు బరువు తగ్గుతారు. గర్భాశయం సాధారణ స్థితికి వచ్చి క్యాన్సర్లు రాకుండా ఉంటాయన్నారు. కాబట్టి ప్రతి బిడ్డ తన తల్లిపాలు తాగే హక్కును పొందేలా చూడాలన్నారు. ప్రతి ఏడాది తల్లిపాల ప్రాముఖ్యతపై ఆగస్టు ఒకటో తేదీ నుండి ఏడు వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఈ వసంత కుమారి, ఏ.ఎన్.ఎం సరిత, అంగన్వాడీ టీచర్లు ఎన్. రమాదేవి, సుమత, గర్భిణీ స్త్రీలు, బాలింతలు పాల్గొన్నారు.

# శ్రావణమాసం బోనాల జాతర.. గజ్జ కట్టి బోనమెత్తిన రజిని..

**- పర్వతగిరిలో బోనాలు, భక్తుల కిటకిట**

**- అమ్మవారికి ప్రత్యేక పూజలు, మొక్కులు చెల్లించుకున్న అధికారులు**



**పర్వతగిరి, ఆగస్టు 06 (ప్రజాజ్యోతి)**
పర్వతగిరి మండలంలో శ్రావణమాస బోనాల జాతర మొదలైంది. దానికితోడు బుధవారం కూడా కలిసి రావడంతో వివిధ గ్రామాల్లో అమ్మవార్ల బోనాలతో పండుగ వాతావరణం నెలకొంది. పర్వతగిరిలో ఆయా కాలనీ ప్రజలు తమ ఇళ్లకు మామిడి తోరణాలను కట్టుకొని అలంకరించు కున్నారు. మహిళలు ఉదయాన్నే ఇళ్లల్లో ప్రత్యేక పూజలు నిర్వహించుకు న్నారు. అమ్మవార్లకు ప్రత్యేక నైవైద్యాన్ని తయారుచేసుకున్నారు. ముందుగా వివిధ గ్రామాల్లోని బొడ్రాయికి నీళ్లు పోసి పూజలు చేశారు. తరువాత ఆ బోనాలను తలలపై పెట్టుకొని డప్పు వాయిద్యాల నడుమ ఊరేగింపుగా బయలుదేరారు. గ్రామ పొలమేరలు, ఆలయాల్లోని అమ్మవార్లను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.

**పర్వతగిరిలో బోనమెత్తిన రజిని...**

పర్వతగిరి మండలకేంద్రంలోని అల్లూరి కాలనీ కి చెందిన నాము రజిని (రజినిబాబు) కి దాదాపు 14 సంవత్సరాల క్రితం దేవుడు పోనాడు గమనించిన తల్లిదండ్రు లు వేములవాడ రాజేశ్వర స్వామి సన్నిధిలో శివునితో కళ్యాణం (దారణం) చేయించారు. నాటినుండి తన పేరు రజిని గా మార్చుకుని నేటివరకు బోనమెత్తడం ఆమె ప్రత్యేకత. ఆడవాళ్లకు దీటుగా తయారవడం కాలుకు గజ్జ కట్టి బోనమెత్తిందంటే ఊరు వాడ ముసలి ముడక ప్రతి ఒక్కరు రజిని బోనం చూడడానికి అల్లూరి సీతారామరాజు సెంటర్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు రజిని బోనం ఆమె ఆటలు ఆసక్తిగా గంటల తరబడి బారులుగా నిలబడి చూస్తారు.

**సామూహిక చైతన్యం..**

గ్రామదేవతలకు వండి పెట్టే భోజనమే బోనం అంటారు. బోనాన్ని గుడిలో అమ్మవారికి సమర్పించడంతో నైవేద్యం అవుతుంది. బోనాన్ని జేజ బువ్వ అని కూడా (తెలంగాణలోని కొన్నిప్రాంతాల్లోల) అంటారు. వర్షాలు బాగా పడాలని, పంటలు బాగా పండాలని, రుతుమార్పుల వల్ల వచ్చే అంటురోగాలు, ఆనారోగ్యాల పాలు కాకుండా ఉండాలని అమ్మ దేవతలకు మొక్కుకుంటారు. ప్రాచీన కాలం నుంచి ఒక ఆచారాన్ని తీసుకువచ్చిన పెద్దలకు కృతజ్ఞతలు చెప్పుకోవడానికి కూడా ఈ బోనం సంప్రదాయాన్ని కొనసాగిస్తుంటారు.

**గిరులలో సిరులు కురవాలని..**

గిరిజనులు సంవత్సరానికి ఒకసారిపోడు వ్యవసాయం ద్వారా పంట పండిస్తారు. దున్నే సమయంలో ముందు కొట్టే చెట్టుకు మొక్కుతారు.'నేను వ్యవసాయం కోసమే నిన్ను కొడుతున్నాను. నీమీద నాకేం కోపం లేదు క్షమించమ్మా! రెండు రోజుల తర్వాత వస్తాన'ని చెప్పి మూడోరోజు దుక్కి దున్ని గింజలు నాటుతారు. చిక్కుడుపంట పండితే చిక్కుళ్ల పండుగ చేసుకుంటారు. ఇంటిపాదుల్లో పెట్టిన విత్తనాలు మొలకలే, తీగలై పారితే ఎంతో సంతోషిస్తారు. ఆ పాదుల్లో మొదటగా పూసిన బీరపువ్వుకు బొట్లు పెడతారు అని పూర్వీకులు చెపుతున్నారు. పూర్వకాలంలో నిరక్షరాస్యులైన ప్రజలు, గిరిజనులు రాయిని కడిగి పసుపు కుంకుమతో బొట్లుపెట్టి దేవత అని మొక్కేవారు. ప్రపంచమంతటా ఈ అమ్మ దేవతల పూజ ఉంది. రూపాలు లేవు కాని వివిధ పేర్లతో అమ్మవార్లను పూజించుకుంటారు. దేవతల్లో ప్రధానంగా ఏడుగురు అక్కా చెల్లెళ్లు. సప్తమాతృకల్లో ఉండే చాముండి దేవతను సౌమ్య రూపంగా గుళ్లల్లో ప్రతిష్ఠించుకుని పూజలు చేస్తారు.పోషణ ఇచ్చేది పోచమ్మ తల్లి అని తెలంగాణలో కొలుస్తారు. గ్రామాల్లో ..పోచమ్మ, మైసమ్మ, ఊరమ్మ, ఊరడమ్మ, కట్ట మైసమ్మ, సరిహద్దులపోచమ్మ, వనంపోచమ్మ, దుర్గమ్మ, మహంకాళమ్మ, బద్ది పోచమ్మ, పెద్దమ్మ, పోలేరమ్మ, ఎల్లమ్మ, మాతమ్మ.. ఇలా రక రకాల పేర్లతో ఉన్న ఎందరో అమ్మ తల్లులకు బోనాలు సమర్పిస్తారు. కాటమరాజు, బీరప్ప, మల్లన్న.. తొట్టెలు,పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు ప్రజల విశ్వాసాలకు పడతాయి. బోనాల పండుగకు అత్తగారింటినుంచి తల్లిగారింటికి వచ్చిన ఆడపిల్లలు బోనం ఎత్తుకోవడం అంటే ఆ ఇంటికి లక్ష్మీదేవే వచ్చినట్టుగా భావిస్తారు.

**అమ్మవారికి ప్రత్యేక మొక్కులు సమర్పించిన అధికారులు**

మండల కేంద్రంలో బుధవారం జరుగుతున్న పోచమ్మ బోనాల కార్యక్రమంలో భాగంగా పోచమ్మ దేవాలయంలో గ్రామస్తులతో కలిసి పోచమ్మతల్లి చల్లని చూపు దీవెనలు ఎల్లవేళలా మన గ్రామ ప్రజల మీద ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మొక్కులు సమర్పించిన గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో శ్రీ మాలోత్ శంకర్ నాయక్, ఎంపీఓ శేషు, పర్వతగిరి గ్రామపంచాయతీ కార్యదర్శి రఘు, కారోబార్ మేడిశెట్టి కరుణాకర్.గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ కుట్రను బహిర్గతం చేస్తూ ఆగ్రహం

## బిజెపి జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిషిధర్ రెడ్డి



**భూపాలపల్లి టౌన్ , ప్రజా జ్యోతి ,ఆగస్ట్ 6**
బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా బీజేపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిషిధర్ రెడ్డి ప్రెస్ నోట్ విడుదల చేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ జంతర్ మంతర్ వద్ద కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ధర్నా బీసీల కోసం కాదని, ముస్లింలకు ప్రత్యేక రిజర్వేషన్ల కోసం జరుగుతున్న కుట్ర మాత్రమేనని ఆరోపించారు. కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో బీసీలను మోసం చేసే ప్రయత్నం ఇప్పుడు ముస్లిం డిక్లరేషన్‌గా మారిందని విమర్శించారు.బీసీలకు 42% రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి, అందులో 10% ముస్లింలకు కట్టబెట్టే కుట్ర కాంగ్రెస్ చేస్తోందన్నారు.ఇది బీసీలకు చేసిన తూటా వాగ్దానమేనని, మిగిలిన 32% మాత్రమే బీసీలకు ఇస్తున్నారని వివరించారు. ప్రస్తుతం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర బీజేపీ ప్రభుత్వం బీసీలకు 27% రిజర్వేషన్లను అమలు చేస్తోందని,కానీ కాంగ్రెస్ ప్రవేశపెట్టిన బీసీ బిల్లుతో బీసీలకు ప్రయోజనం కేవలం 5% మాత్రమేనని పేర్కొన్నారు.ఇది నిజంగా బీసీల కోసం కాదు – ముస్లింల కోసమే రూపొందించిన రాజకీయ స్కెచ్ అని స్పష్టం చేశారు.కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ ఓ రాజకీయ నాటకాన్ని ఆడుతోందని విమర్శించారు.తెలంగాణలో మతాధారి త రిజర్వేషన్లు అమలు చేయాలనుకోవడం రాజ్యాంగ విరుద్ధమని, అంబేద్కర్ సిద్ధాంతాల ను తాకట్టు పెట్టిన పార్టీగా కాంగ్రెస్‌ను అభివర్ణించారు.బీసీలకు 42% రిజర్వేషన్ల బిల్లును మద్దతిస్తామని, లేకపోతే అడ్డుకుంటా మని నిశీధర్ రెడ్డి స్పష్టం చేశారు. బలహీనవర్గాలకు పట్టం కడుతున్న పార్టీ బీజేపీయే, బీసీని ప్రధానిగా చేసిన ఘనత బీజేపీదే అని గుర్తు చేశారు. రాష్ట్ర కేబినెట్, నామినేటెడ్ పదవుల్లో బీసీలకు తగిన ప్రాధాన్యం ఇవ్వకపోవడాన్ని ఖండించారు.బీసీల పేరుతో ముస్లింలకు లాభం చేకూర్చే కుట్ర కాంగ్రెస్‌దే. బీసీ సామాజికవర్గం మేలుకుని కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైంది అని నిశీధర్ రెడ్డి పేర్కొన్నారు.

## తిమ్మాపురం పోచమ్మతల్లికి బోనాలు..

**సంగెం,ఆగస్టు06(ప్రజాజ్యోతి):**



మండలంలోని తిమ్మాపురం గ్రామంలో గ్రామ దేవత పోచమ్మకు ప్రజలు బోనమెత్తారు.బుధవారం రోజున ప్రతీ ఇంటి నుంచి బోనం తయారుచేసుకొని మహిళలు ఆలయానికి తరలివెళ్లారు. అనంతరం అమ్మవారికి నైవేద్యాన్ని సమర్పించారు.యువకుల కేరింతలు మధ్య బోనాలు,ఊరేగింపు నిర్వహించారు.గ్రామస్థులంతా పోచమ్మతల్లి ఆలయానికి చేరుకున్నారు.వర్షాలు బాగా కురిపించి ప్రజలు సుఖసంతో షాలతో ఉండేలా చూడాలని మొక్కుకున్నారు.ఈ కార్యక్రమంలో యువకులు మహిళలు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బోనాల జాతర



**నెక్కొండ ఆగస్టు 06 (ప్రజాజ్యోతి)**
నెక్కొండ మండలంతో పాటు మండలంలోని పలు గ్రామాలలో బోనాల జాతర సంబరాలు అంబరా న్నం టాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబిస్తూ, ఈ వేడుకల్లో స్థానిక మహిళలు, భక్తులు అత్యంత ఉత్సాహంగా పాల్గొన్నారు. భక్తిశ్రద్ధలతో అమ్మవారికి నైవేద్యాలు సమర్పించడానికి మహిళలు నెత్తిన బోనాలు పెట్టుకుని ఊరేగింపుగా వెళ్లారు. అలాగే, పలువురు భక్తులు తమ మొక్కుబడులను ప్రత్యేక పూజలు నిర్వహించారు. డప్పుల శబ్దాలు, మహిళల కోలాటాలతో జాతర ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది. ఈ కార్యక్రమానికి వివిధ పార్టీల నాయకులు, ప్రముఖులు హాజరై, అమ్మవారి ఆశీస్సులు పొందారు. జాతర సందర్భంగా ఆలయ ప్రాంగణాన్ని ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సంబరాల్లో పిల్లలు, పెద్దలు అనే తేడా లేకుండా అందరూ పాల్గొని ఆనందంగా గడిపారు. బోనాల జాతర ద్వారా తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, బంధుత్వాల విలువలు మరోసారి ప్రజలకు గుర్తు చేయబడ్డాయి. ఈ వేడుకలు స్థానికులకు ఆనందాన్ని, ఉత్సాహాన్ని నింపాయి. పండుగ వాతావరణం నెలకొనడంతో మండల కేంద్రంలోని గ్రామస్తులందరూ సంతోషంగా కనిపించారు.

## యువత క్రీడల్లో రాణించాలి:సీఐ

**నర్సంపేట/ప్రజాజ్యోతి**



ఇప్పల్ తండ గ్రామంలో వాలీబాల్ కోర్టు నీ ప్రారంభించి గ్రామంలో ఉన్న యువత తో కలిసి వాలీబాల్ ఆడటం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో గ్రామస్తులు, యువత ఆసక్తితో హాజరు కావడం జరిగింది. ఇట్టి సందర్భంగా ఇన్స్పెక్టర్ రఘుపతి రెడ్డి మాట్లాడుతూ యువత చదువుతోపాటు, క్రీడలపై ఆసక్తి కనబరచడం మంచి సంకేతమని , క్రీడలపై ఆసక్తి చూపడం ద్వారా చెడు వ్యసనాలకు దూరం అవుతారని అలాగే , క్రీడల్లో ప్రతిభ కనబరిచిన వారికి ప్రభుత్వ ఉద్యోగాల్లో కోట ఉంటుందని తెలుపడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్సై అరుణ్ కుమార్, వారి సిబ్బంది పాల్గొన్నారు.

## మూగ జీవులకు దిక్కెవరు?

**మహాముత్తారం,ఆగస్టు 6. ప్రజాజ్యోతి**



మండల కేంద్రములోని ప్రభుత్వ పశు వైద్య కేంద్రం అధికారులు సమయ పాలన పాటించక పోవడంతో పశువుల యజమానులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు..ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు అందుబాటులో ఉండాల్సి ఉండగా బుధవారం మూడు గంటలకే తాళం వేసి వెళ్లారు.మండల పశు వైద్యాధికారి డాక్టర్ భారత్ ను వివరణ కోరగా తాను సెలవులో ఉన్నానని సిబ్బంది ఒక్కరూ మాత్రమే ఉన్నారని సమాధానం ఇచ్చాడు.సిబ్బంది శ్రీనివాస్ ను అడగగా తాను స్థానికంగానే ఉంటున్నానని ఎవరైనా ఫోన్ చేస్తే వచ్చి వైద్యం అందిస్తానని చెప్పడం విశేషం.ఏమి తెలియని వారు వచ్చి తాళం వేసి ఉండడం చూసి తిరిగి వెళ్లిపోవాల్సిందేన అని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.ఏది ఏమైనా ఒక్కరూ అందుబాటులో ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారు.అదే రోజు జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ కాటారం సబ్ కలెక్టర్ మాయంక్ సింగ్ పర్యటించడం విశేషం.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**మహాముత్తారం,ఆగస్టు 6. ప్రజాజ్యోతి**

కోర్లకుంట 11 కేవి ఫీడర్ పరిధిలో చెట్ల కొమ్మలు తొలగించుట మరియు మరమ్మత్తుల పని దృష్ట్యా నేడు ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు మాదారం, కోర్లకుంట, జీలపల్లి, పర్లపల్లి, లింగాపూర్ ప్రాంతాలలో విద్యుత్ అంతరాయం కలుగుతుందని విద్యుత్ అధికారులు తెలిపారు.విద్యుత్ వినియోగదారులు సహకరించగలరని అధికారులు కోరారు.

## షైన్ పాఠశాలలో టి.సి.ఎస్ కంపెనీ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు

**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి ,ఆగస్టు 6.**



భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని షైన్ పాఠశాలలో, ప్రొఫెసర్ జయశంకర్ జన్మదిన పురస్కరించుకొని, విద్యార్థిని విద్యార్థులకు టాటా బిల్డింగ్ ఇండియా వారి ఆధ్వర్యంలో ఆత్మ నిర్భర భారత్ అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు మేము సైతం దేశాభివృద్ధిపై సూచనలు, సలహాలు ప్రభుత్వాలకు ఇవ్వగలమని సూచించారు. అనంతరం వ్యాసరచన పోటీలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో టిసిఎస్ పర్యవేక్షణ అధికారి రాజు, పాఠశాల చైర్మన్ కుమార్ యాదవ్, కరస్పాండెంట్ భానుచందర్ ,ప్రిన్సిపాల్ ప్రవంతి, అధ్యాపకులు రాజేష్ కుమార్ మరియు విద్యార్థిని విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.

## బిడ్డకు తల్లిపాలే మొదటి టీకా

**తహసీల్దార్ సునీత**

**ప్రజాజ్యోతి-మొగుళ్ళ పల్లి (ఆగష్టు 06)**



బిడ్డకు తల్లి పాలే మొదటి టీకా అని జీవితాంతం బిడ్డను పలు వ్యాధుల నుండి రక్షిస్తాయని తహసీల్దార్ సునీత అన్నారు. అంతర్జాతీయ తల్లి పాల వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలకేంద్రంలో అంగన్వాడీ టీచర్ లు నిర్వహించిన తల్లి పాల వారోత్సవాల కార్యక్రమానికి తహసీల్దార్ ముఖ్య అతిథిగా హాజరైనారు.ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ అమ్మ పాలు అమృతంతో సమానమని బిడ్డకు తల్లి మురుపాలు సంజీవిని లాంటివన్నారు. అంగన్వాడీ కేంద్రాలు మనదేశంలో పుట్టిన మొదటి గంటలోనే 4 శాతం పసిపిల్లలు తల్లిపాలు తాగుతున్నారని బంగ్లాదేశ్ లో 92 శాతం పసిపిల్లలు తల్లి పాలు తాగుతున్నారనితెలిపారు. ప్రపంచంలో తల్లిపాలకు మించిన ఔషదం లేదని అవి అత్యంత విశిష్టమైనవన్నారు. బిడ్డకు తల్లిపాలు తాగిస్తే బిడ్డ, తల్లి, అనేక వ్యాధుల నుంచి రక్షించబడతారని బిడ్డ పుట్టిన మొదటి గంటలో తల్లి నుంచి వచ్చే ముర్రు పాలు అమృతంతో సమానమని, బిడ్డను భవిష్యత్తులో షుగర్, అధిక బరువు, ఆస్తమా, వంటి రోగాల నుంచి కాపాడుతాయన్నారు. తల్లిపాలు బిడ్డ ఎంత ఎక్కువ కాలం తాగితే అంత బాగా తెలివితేటలు వృద్ధి చెందుతాయని వివరించారు, తల్లిపాలు ముద్దు డబ్బా పాలు వద్దన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు రజిత, వెన్నెల, శ్రీమత, సప్న , ఆశా వర్కర్లు సుమలత, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ కాంగ్రెస్ పార్టీ ధర్నాలో జిల్లా నాయకులు లోక్కుంట్ల ప్రవీణ్

**లింగాల గణపురం, ఆగస్టు, 6 (ప్రజాజ్యోతి)**



దేశ రాజధాని ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జనం ఎంతో వాటా అంతా అనే రాహుల్ గాంధీ నినాదాన్ని ఆచరణలో పెట్టే దిశగా కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర సర్కార్ విద్య, ఉద్యోగాలు స్థానిక సంస్థల్లో బీసీలకు42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లును ఆమోదించాలని ఢిల్లీలో నీ జంతర్ మంతర్ వద్ద చేపట్టిన ధర్నా లో కాంగ్రెస్ పార్టి జనగామ జిల్లా ఓ బీ సీ సెల్ చైర్మన్ లోక్కుంట్ల ప్రవీణ్ పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవ కార్యక్రమం

**తల్లిపాలలో వ్యాధి నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుంది : సూపర్వైజర్ సరళ**

**జనగామ (కొడకండ్ల) ఆగస్టు 06 (ప్రజాజ్యోతి) :**



అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా మండలంలోని రేగుల గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో బుధవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సరళ పాల్గొని తల్లిపాల ప్రాముఖ్యతను గర్భిణీలు బాలింతలకు వివరించారు. బిడ్డ పుట్టిన వెంటనే ముర్రు పాలు పట్టించాలని, తల్లి పాలలో వ్యాధి నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని, బిడ్డ ఆరోగ్యానికి ఎదుగుదలకు పాలు దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్, ఉపాధ్యాయులు, ఏడబ్ల్యూటీ లు జయమ్మ, స్వరూప, బాలింతలు, గర్భిణీలు, పిల్లలు పాల్గొన్నారు.

## ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద దీక్షలో పాల్గొన్న బొమ్మగాని విక్రమ్ గౌడ్

**జనగామ (కొడకండ్ల) ఆగస్టు 06 (ప్రజాజ్యోతి) :**



బీసీ లకు విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని, ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ, బీసీ సంఘం రాష్ట్ర నాయకుడు బొమ్మగాని విక్రమ్ గౌడ్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్ లో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన విధంగా అధికారంలోకి రాగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి రాగానే కుల దామాషా ప్రకారం జనాభాను లెక్కించి అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించడం జరిగిందని, దానిని బిజెపి ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ అమలు చేయకుండా దాటవేత ధోరణి అవలంబిస్తూ, కపట ప్రేమ నటిస్తోందని, దానికి నిరసనగా ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ, బీసీ సంఘాల ఆధ్వర్యంలో జంతర్ మంథర్ వద్ద పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. తక్షణమే కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసి తన చిత్తశుద్ధిని చాటుకోవాలని, విక్రమ్ గౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో కొడకండ్ల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మసురం రవీందర్, దేశగాని నాగరాజు గౌడ్, పొడిశెట్టి వెంకన్న గౌడ్, పాల్గొన్నారు.

## కలెక్టర్ ఆకస్మిక తనిఖీ.. భూ భారతి దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి



**నెక్కొండ ఆగస్టు 6 (ప్రజాజ్యోతి)**

భూ భారతి, రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. బుధవారం నెక్కొండ మండల తహసీల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, వాటిని ఎలా పరిష్కరించాలో అధికారులకు సూచనలు ఇచ్చారు. దరఖాస్తుదారులకు వెంటనే నోటీసులు జారీ చేయాలని ఆమె ఆదేశించారు.భూ భారతి దరఖాస్తుల పరిష్కారానికి ప్రభుత్వం ఆగస్టు 15 వరకు గడువు ఇచ్చినందున, వాటిని క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, పాత రికార్డులను కూడా పరిశీలించి, రేపటిలోగా పూర్తి చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. అలాగే, కార్యాలయ అటెండెన్స్ పరిశీలించి, పర్సనల్ రిజిస్టర్లు, మూమెంట్ రిజిస్టర్లను తప్పనిసరిగా నిర్వహించాలని, ఉద్యోగులందరికీ బయోమెట్రిక్ అటెండెన్స్ తప్పనిసరి అని తహసీల్దార్ రాజకుమార్‌కు సూచించారు. ఈ తనిఖీలో వరంగల్ ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, వరంగల్ డీఏఓ ఫణి కుమార్, డీటీడీఓ సౌజన్య, నెక్కొండ తహసీల్దార్ రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కోటగుళ్ళు భవాని మాతకు రూ. 5 వేలతో గాజుల వితరణ

**గణపురం ప్రజా జ్యోతి ఆగస్టు 06**



కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లు భవాని మాతకు గణపురం మండల కేంద్రానికి చెందిన హరిప్రియ కంగన్ హాల్ నిర్వాహకులు సంగెపు మానస సతీష్ దంపతులు రూ.5 వేలతో గాజులను అందజేశారు. శ్రావణమాసం సందర్భంగా నూతన గృహప్రవేశాన్ని పురస్కరించుకొని సతీష్, మానస దంపతులు స్వామి వారికి పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. భవాని మాతకు గాజులను అందజేసిన సతీష్ మానస దంపతులకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.


# రామప్ప దేవాదుల నీటిని గణప సముద్రానికి తరలించాలి

**ఆయకట్టు రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలి**

**మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి**

**గణప సముద్రం సరస్సు నీటిమట్టాన్ని పరిశీలించిన బిఆర్ఎస్ నాయకులు**

**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 06**



రామప్ప నుండి దేవాదుల నీటిని గణప సముద్రం సరస్సుకు తరలించాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆయన కాకతీయులు నిర్మించిన గణప సముద్రం సరస్సు నీటి మట్టాన్ని బి ఆర్ఎస్ నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ వ్యవసాయ సీజన్ లో సరైన వర్షాలు పడకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడిందని ప్రస్తుతం సరస్సులో కేవలం 15 అడుగుల నీరు మాత్రమే నిల్వ ఉందని ప్రతిరోజు మిషన్ భగీరథ పథకం ద్వారా నాలుగు మండలాలకు నీటిని తరలిస్తుండడంతో ఆయకట్టు రైతులు ఆందోళనలో ఉన్నారన్నారు. ఈ వర్షాకాలం సీజన్ లో ఇప్పటివరకు భారీ వర్షాలు పడకపోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని అడపాదడప పడ్డ వర్షాలకు రైతులు నాట్లు వేసుకొని సాగునీటి కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రస్తుతం ఉన్న నీటిమట్టం కనీసం 15 రోజులకు కూడా సరిపోయే పరిస్థితి లేదని ఇప్పటికే రైతాంగం వేలాది రూపాయల పెట్టుబడి పెట్టి మరి నాట్లు వేసి నష్టపోయే పరిస్థితి కనిపిస్తుందన్నారు. రైతుల కష్టాన్ని దృష్టిలో ఉంచుకొని స్థానిక ఎమ్మెల్యే ఇరిగేషన్ శాఖ అధికారులు వెంటనే స్పందించి దేవాదుల నీటిని రామప్ప సరస్సు నుండి గ్రావిటీ కెనాల్ ద్వారా గణప సముద్రం సరస్సుకు తరలించాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట భూపాలపల్లి మాజీ కౌన్సిలర్ గండ్ర హరీష్ రెడ్డి, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మోతే కరుణాకర్ రెడ్డి, కొండాపూర్ మాజీ ఎంపీటీసీ మందల అశోక్ రెడ్డి, బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు కసిరెడ్డి వెంకటరమణారెడ్డి, బైరగాని కుమార్ స్వామి,కట్ల శంకరయ్య, గాజర్ల చింటూ గౌడ్, మంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమహిళా శక్తి ఎందరో మహిళలకు స్వయం ప్రతిపత్తి

**ఆర్థిక భరోసా కల్పిస్తున్న వనిత టీ స్టాల్ : జిల్లా కలెక్టర్ రిజ్వాన్ షేక్**

**జనగామ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 6 (ప్రజాజ్యోతి) :**




కోటి మంది మహిళామణులను కోటీశ్వరులగా తీర్చిదిద్దాలనే మహెూన్నత లక్ష్యంతో ఇందిరా మహిళాశక్తి పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.కలెక్టరెట్ ముందు కళ్యాణి స్వయం సహాయక సంఘానికి చెందిన మంజుల అనే మహిళ 2 లక్షల ఋణం తో ఏర్పాటు చేసిన వనిత టీ స్టాల్ ను బుధవారం కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రారంభించారు. కలెక్టర్ స్వయంగా స్టవ్ వెలిగించి పాలు పెట్టి వ్యాపారం బాగా జరగాలని ఈ సందర్భంగా కోరారు. అనంతరం డిఆర్ డిఏ పీడీ, ఎల్ డిఎం, మున్సిపల్ కమిషనర్, బ్యాంక్ అధికారులతో కలిసి కలెక్టర్ టీ తాగి రుచికరంగా ఉందని చాలా బాగుందని ఎస్ హెచ్ జి మెంబర్ మంజుల ను కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరా మహిళాశక్తి పథకంతో మహిళలు ఆర్థికంగా ప్రగతి సాధిస్తున్నారన్నారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా ఎందరో మహిళలకు ఆర్థిక భరోసా కలుగుతుందని మహిళలను విజయవంతమైన వ్యవస్థాపకులుగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఏ ఒక్క మహిళ ఎవరిపైన ఆధారపడకుండా మహిళామణుల స్వయం ఉపాధికి ప్రభుత్వం అండగా నిలబడుతుందన్నారు. ఇప్పటి వరకు ఏర్పాటుచేసిన వనిత టీ స్టాల్ ద్వారా దాదాపు రోజు మూడు వేల రూపాయల ఆదాయాన్ని మహిళలు పొందుతున్నారన్నారు. వవిత టీ స్టాల్ లో కేవలం టి అమ్మకం ఒక్కటే కాదని డిమాండ్ కు తగ్గట్టుగా చేతి ఉత్పత్తుల అమ్మకం, భోజనం, ప్రజలకు అవసరమైన వస్తువుల అమ్మకాలు కూడా ఉంటాయన్నారు.ఈ కార్యక్రమం లో ఏపిడి, డీపీఎం, స్వయం సహాయక సభ్యులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకలలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

**గణపురం మండల మాజీ వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్**

**గణపురం ప్రజా జ్యోతి ఆగస్టు 06**

భూపాలపల్లి ఎమ్మెల్యే శ్రీ గండ్ర సత్యనారాయణరావు ఆదేశానుసారం నగరంపల్లి గ్రామానికి చెందిన శ్రీ ముత్యం ప్రమీల– కొమురయ్య దంపతుల మనమరాలు వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులకు నూతన వస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ శ్రీ విడిదినేని అశోక్ గ్రామ కమిటీ అధ్యక్షులు కుమార్ ,మాజీ సర్పంచ్ లు వంగ రవి,ఆలూరు కుమార్ స్వామి, నాయకులు భాష బోయిన మల్లికార్జున్, ముత్యం లింగయ్య తదితరులు పాల్గొన్నార.



## బీసీ రిజర్వేషన్ 42% కొరకు ఢిల్లీ జంతర్ మంతర్ ధర్నా లో పాల్గొన్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంపటి భువనసుందర్ భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ (గణపురం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు)రేపాక రాజేందర్

**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 06**



42% బీసీ రిజర్వేషన్లపై నిర్వహించనున్న చలో ఢిల్లీ కార్యక్రమంలో ఢిల్లీలో జంతర్ మంతర్ దగ్గర ధర్నాలో పాల్గొన్న భూపాలపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంపటి భువన సుందర్ భూపాలపల్లి జిల్లా వ్యవసాయ కమిటీ వైస్ చైర్మన్ గణపురం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేపాక రాజేందర్ పాల్గొనడం జరిగింది

## రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఏవివి పాఠశాల విద్యార్థి

**వరంగల్ సిటీ, ఆగస్టు 6 (ప్రజాజ్యోతి):**



వరంగల్ నగరంలోని ఏవివి పాఠశాలకు చెందిన నగునూరి కీర్తన శ్రీ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ భుజేందర్ రెడ్డి తెలిపారు. గత నెల 27 న హన్మకొండ జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో ఏడవ తరగతి చదువుతున్న కీర్తన శ్రీ 12 సంవత్సరాల బాలికల విభాగంలో లాంగ్ జంప్ లో ప్రథమ స్థానం మరియు 60 మీటర్ల పరుగు పందెంలో ద్వితీయ స్థానం సాధించినది. లాంగ్ జంప్ లో మంచి ప్రతిభ కనబరిచి ఈనెల 7న జనగామ జిల్లాలో జరిగే 4వ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక అయినందున కీర్తన శ్రీని ఉపాధ్యాయ బృందం అభినందించారు. బుధవారం పాఠశాల ఆవరణలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ క్రీడలు మానసిక శారీరక అభివృద్ధికి దోహదపడతాయని ప్రతి ఒక్కరు కనీసం రోజుకు ఒక గంట సమయం క్రీడల కోసం కేటాయించాలని తెలిపారు. అదే విధంగా కీర్తన శ్రీ రాష్ట్రస్థాయిలో కూడా మంచి ప్రతిభ కనబరిచి పథకం సాధించాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ భవన నిర్మాణ పనుల పర్యవేక్షణ

**వరంగల్ సిటీ, ఆగస్టు 6 (ప్రజాజ్యోతి):**



గ్రేటర్ వరంగల్ 32వ డివిజన్ లో రాష్ట్ర మంత్రివర్యులు కొండా సురేఖ మురళీధర్ సహకారంతో నిర్మిస్తున్న గ్రంథాలయం నూతన భవన స్లాబ్ వేస్తున్న పనులను స్థానిక కార్పొరేటర్ పల్లం పద్మా రవి బుధవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్లో చదువుకున్న యువతీ యువకులకు ఈ భవనం ఎంతగానో ఉపయోగపడుతుందని ఈ భవనాన్ని మరింతగా ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా తీర్చిదిద్దుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ సంతోష్, డిఈ రవి కిరణ్, ఏఈ సుకృత, వర్క్ ఇన్స్పెక్టర్ సుధాకర్, మేస్త్రి శీను తదితరులు పాల్గొన్నారు.

## కాకతీయ హై స్కూల్ పూర్వ విద్యార్థుల ఔదార్యం

**- ఎంజీఎం ఆసుపత్రికి వైద్య పరికరాలు పంపిణీ**

**వరంగల్ సిటీ, ఆగస్టు 6 (ప్రజాజ్యోతి):**




నగరంలోని సుబేదారి ప్రాంతం కాకతీయ హై స్కూల్ 1990వ సం. టెన్త్ బ్యాచ్ విద్యార్థులు ఔదార్యం చాటుకున్నారు. పేదల ఆసుపత్రి ఎంజీఎం దవాఖానకు నిత్యం వివిధ ప్రాంతాల నుండి వ్యాధులతో బాధపడుతూ వైద్యం కోసం అధిక సంఖ్యలో వస్తుంటారు. వారికి సేవలు అందించడం కోసం బుధవారం ఒక డీ – ఫీబ్రిలేటర్, 12 వీల్ చైర్లు అందజేశారు. ఎంజీఎం దవాఖాన సూపరిండెంట్ డాక్టర్ కిషోర్ కుమార్, డాక్టర్ రాంకుమార్ రెడ్డి, ఆర్యం ల సమక్షంలో ఎం.జి.ఎం ఆర్ఎంఓ కి అందించారు. ఈ సందర్భంగా వారిని పలువురు అభినందించారు. కార్యక్రమంలో కాకతీయ హై స్కూల్ 1990 బ్యాచ్ తరపున పి. సత్యనారాయణ రావు, యస్. విజయకుమార్, శ్రీనివాస్, చిట్టి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ పథకానికి నీటి సరఫరా నిలిపివేయాలి

## అధికారులకు వినతిపత్రం అందజేసిన ఆయకట్టు రైతులు

**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 06**
ప్రస్తుత వర్షాకాలం సీజన్ లో గణప సముద్రం సరస్సులో నీటి నిల్వలు పూర్తిగా తగ్గిపోవడం వల్ల మిషన్ భగీరథ పథకానికి నీటి సరఫరా నిలిపివేయాలని సరస్సు ఆయకట్టు రైతులు బుధవారం జిల్లా కలెక్టర్, ఇరిగేషన్ ఈఈ మిషన్ భగీరథ డీఈ స్థానిక తహసీల్దార్ లకు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గణపసముద్రం చెరువులో బిగించిన నీటి మోటర్లు నిలుపుదల చేయాలని గోదావరి నీటితో నీటి మట్టం నిల్వ చేసిన తర్వాత మాత్రమే త్రాగునీటి కోసం వాడుకోవాలని వినతిలో పేర్కొన్నారు. అదేవిధంగా మిషన్ భగీరథ పథకం ప్రారంభ సమయంలో ప్రభుత్వ ఒప్పందంలో భాగంగా సరస్సును రిజర్వాయర్ గా మార్చి రామప్ప దేవాదుల నీటిని సరస్సులోకి మళ్లించి 25 అడుగుల నీటిమట్టం ఉన్నప్పుడు మాత్రమే మిషన్ భగీరథ నీటి సరఫరాకు వాడుకోవాలని నిబంధన ఉన్నప్పటికీ అధికారులు స్పందించడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత వ్యవసాయ సీజన్లో సరస్సు ఆయకట్టు కింద నాటువేసిన వరి పంటలు పూర్తిగా ఎండిపోయే పరిస్థితి ఉందని వినతిపత్రంలో పేర్కొన్నారు. వెంటనే దేవాదుల నీటితో సరస్సును నింపాలని అప్పటివరకు మిషన్ భగీరథకు నీటి సరఫరా నిలిపివేయాలని విజ్ఞప్తి చేశారు. గణపురం పిఏసిఎస్ వైస్ ప్రెసిడెంట్ సిరినేని బాబురావు కసిరెడ్డి వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో రైతులు వినతి పత్రాలను అందజేశారు.

# ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి

**గార్ల, ఆగస్టు 6 (ప్రజా జ్యోతి)**
ప్రొఫెసర్ జయశంకర్ గారి జయంతిని పురస్కరించుకొని, గార్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపాల్ డా. డి. రాజు గారి అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని అధ్యాపకుల సమన్వయంతో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ రామ్మోహన్ రావు,డాక్టర్ డి చార్లీ, బి పున్నంచందర్, డాక్టర్ జి సుందరయ్య, ఏ రాజేష్, ఎన్ స్వరూపరాణి, కే హరికృష్ణ, మరియు తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు సైతం ఉత్సాహంగా హాజరై ప్రొఫెసర్ జయశంకర్ గారి జీవిత విశేషాలను, తెలంగాణ ఉద్యమంలో ఆయన పోషించిన కీలక పాత్రను గౌరవపూర్వకంగా స్మరించుకున్నారు. కళాశాల ప్రాంగణంలో జయశంకర్ గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం



అధ్యాపకులు ఆయన సేవలపై ప్రసంగాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో తెలంగాణ చరిత్ర, సంస్కృతి పట్ల గౌరవభావన పెంపొందించడమే లక్ష్యంగా నిర్వహించబడింది.

# బయ్యారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన లెనిన్ వత్సల్ టోప్పో

- సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలకు అవగాహన కల్పించాలి
- నిత్యం వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

**బయ్యారం,ఆగస్టు 6. ప్రజా జ్యోతి**
మహబూబాబాద్ జిల్లా బయ్యారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో ఈ సందర్భంగా వారు సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. పేషంట్లు వస్తున్నందున సిబ్బంది ఆసుపత్రి పరిసర ప్రాంతాలను నిత్యం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. వైద్యులు 24గంటలు అందుబాటులో ఉండాలని, మందులు సరిపడా నిల్వ ఉంచుకోవాలని, పారిశుద్ధ్యం విషయంలో అధికారులు క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని, దోమల వ్యాప్తిని అరికట్టాలన్నారు. గ్రామాల్లో మెడికల్ క్యాంపులు, ర్యాపిడ్ టెస్టు నిర్వహించాలని, గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ సమర్థవంతంగా నిర్వహించాలని, నీటి నిల్వ ప్రాంతాల్లో బ్లీచింగ్ చేపించాలని, సీజనల్ వ్యాధులపై ప్రత్యేక దృష్టి పెట్టి




పనిచేయాలన్నారు. అనంతరం మండల కేంద్రములోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలను సందర్శించి 10 వ,తరగతి పాఠ్యాంశాలు,విద్యార్థుల ప్రోగ్రెస్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు విజయకుమార్,ఎంపిడిఓ విజయలక్ష్మి,ఎమ్ఈఓ దేవేంద్ర చారి,పంచాయతీ కార్యదర్శి శ్రీధర్,ఏఎన్ఎమ్ లు,ఫార్మాసిస్టు రామ్ నర్సయ్య,ల్యాబ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇర్సులాపురం ఎంపీటీసీ బరిలో దొంతు నర్సయ్య.

**బయ్యారం, ఆగస్టు 6. ప్రజా జ్యోతి**
రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇర్సులాపురం ఎంపీటీసీ బరిలో స్థానికుడు దొంతు నర్సయ్య గౌడ్ నిలబడడానికి సిద్ధంగా ఉన్నానని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఇర్సులాపురం,కోటగడ్డ గ్రామ ప్రజలు అత్యధికంగా ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చెయ్యడానికి సిద్ధంగా ఉన్నానని,పార్టీ తరఫున బి ఫామ్ ఇవ్వని యెడల ఇండిపెండెంట్ అభ్యర్థిగా నైనా పోటీ చేస్తానని రెండు గ్రామాల ప్రజలు నా వ్యక్తిత్వాన్ని చూసి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ప్రజల అభీష్టం మేరకు నేను ఎంపిటిసి కి పోటీ చేయ్యడానికి నిర్ణయం తీసుకున్నానన్నారు. నేను గత 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్నానని,కాంగ్రెస్ పార్టీ



నాయకులు కార్యకర్తలు నా అభిమానులు అందరికీ తెలియజేస్తున్నా. పార్టీలు మారకుండా ఒకే పార్టీ ఉండి దశబ్దాలుగా జెండా మోస్తూ కోటగడ్డ గ్రామంలో 30 సంవత్సరాల నుండి నిజాయితీ ఉన్నానని అందరూ పార్టీలు మారిన నిజాయితీగా నేను కాంగ్రెస్ పార్టీ జెండా మోస్తూ ప్రజలందరికీ డాక్టర్ గా సేవలందిస్తూ ప్రజల మనసుల్లో స్థానం సంపాదించానని ఈ సారి స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండాను కోటగడ్డలో ఎగరేయడానికి సిద్ధంగా ఉన్నానన్నారు. ప్రజలు నా వైపు ఉన్నారని గెలుపు తప్పకుండ సాధిస్తానన్నారు.

## బల్దియాలో ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలు

**వరంగల్ సిటీ, ఆగస్టు 6 (ప్రజాజ్యోతి):**



తెలంగాణ సిద్ధాంత కర్త ఆచార్య కొత్తపెల్లి జయశంకర్ 92వ జయంతిని పురస్కరించుకొని బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ పాల్గొని జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అంతకు ముందు ఉదయం హనుమకొండలోని ఏకశిలా పార్కులో గల ప్రో.జయశంకర్ విగ్రహానికి బల్దియా కమిషనర్ పూలమాలను వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బల్దియా అదనపు కమిషనర్ జోనా, ఇన్చార్జి ఎస్ ఈ, సిటీ ప్లానర్ లు మహేందర్ రవీందర్ రాడేకర్, హెచ్ఓ లు రమేష్, లక్ష్మారెడ్డి, ఏఓ శివ లింగం, జేఏఓ సరిత, సూపరిండెంట్ బాకం సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## యువత బిఆర్ఎస్‌కు మద్దతుగా నిలబడాలి

**మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న**

**ఘనంగా మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి జన్మదిన వేడుకలు**

**నల్లబెల్లి, ఆగస్టు 6( ప్రజా జ్యోతి)**



వరంగల్ జిల్లా నల్లబెల్లి బస్టాండ్ సెంటర్ లో బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో బుధవారం నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టపాసులు పేల్చి, కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేసిన మాజీ జడ్పీటీసీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న. మండల పార్టీ అధ్యక్షుడు డా. బానోతు సారంగపాణి. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే విఫలం చెందిందని రాబోయే ప్రభుత్వం బిఆర్ఎస్ పార్టీ దే అన్నారు. ఇందుకు రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ కు గట్టి బుద్ధి చెప్పాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ఊడుగుల ప్రవీణ్ గౌడ్, పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి కోటిలింగాచారి,మాజీ వైస్ ఎంపీపీ గందె శ్రీలత శ్రీనివాస్ గుప్తా, క్లస్టర్ ఇంచార్జ్ ఇంగ్లీ శివాజీ, గ్రామ పార్టీ అధ్యక్షులు గండు శ్రీధర్. మాజీ అధ్యక్షులు కందికొండ రాములు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీ లు, యూత్ అధ్యక్షులు పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతిపై వెళ్లిన ఉపాధ్యాయునికి సన్మానం

**బయ్యారం,ఆగస్టు 6. ప్రజా జ్యోతి**



మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ పీజీ రోడ్డు పాఠశాలలో ఎస్జీటీ ఉపాధ్యాయునిగా కొంతకాలం పనిచేసి ప్రమోషన్ పై ఎంపీ యుపిఎస్ కొత్తగూడ పాఠశాలకు వెళ్లిన ఉపాధ్యాయులు తీగల రమేష్ కీ పాఠశాల ఎచ్ఎం ఆర్.వెంకటేశ్వర్లు అధ్యక్షతన ఘనంగా ఆత్మీయ సన్మాన వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ దేవేంద్ర చారి,కాంప్లెక్స్ ఎచ్ఎంలు లింగరాజు,శ్రీనివాస్, ఉపాధ్యాయులు బయ్యారం వీరన్న,ఉప్పలయ్య,భావ్ సింగ్,భద్రు నాయక్,కుమారి, బసవ వెంకన్న, ప్రవీణ్,వెంకటరమణ సన్మాన గ్రహీత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు -ఎడిఏ శ్రీనివాసరావు

**బయ్యారం,,ఆగస్టు 6. ప్రజా జ్యోతి**
మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలోని ఎరువులు-పురుగు మందుల షాపులపై మహబూబాబాద్ డివిజన్ వ్యవసాయ సంచాలకులు శ్రీనివాసరావు ఫర్టిలైజర్,ఫెస్టిసైడ్స్ షాపులలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. బుధవారం బయ్యారం మండల కేంద్రంలోని లక్ష్మి గణేష్, రైతు-మిత్ర,కొత్తపేటలోని మదీనా ట్రేడర్స్,శ్రీ దివ్య ట్రేడర్స్,షాపులను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. దీనిలో భాగంగా ఫర్టిలైజర్స్ షాపుల్లో స్టాక్, స్టాక్ బోర్డు,బిల్ పుస్తకాలు పరిశీలించారు. ఎరువుల దుకాణాలు యజమానులు యూరియా కృత్రిమ కొరత సృష్టించినా,ఎక్కువ ధరలకు అమ్మినా,అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఎరువుల షాపుల యజమానులను హెచ్చరించారు. ఈ యొక్క తనిఖీలలో మండల వ్యవసాయధికారి బి.రాంజీ, మహబూబాబాద్ టెక్నికల్ ఏవో రాజు, వ్యవసాయ విస్తరణ అధికారులు,పాల్గొన్నారు.